
TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
బుధవారం జూలై 24,2024

## సింగరేణికి రూ.1,600 కోట్లు





సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం జూలై 24,2024 పేజీలు :8 వెల :రూ 6/-



# యువ మిత్ర




## యువత నైపుణ్యాభివృద్ధి, ఉ ద్యోగాలు లక్ష్యం గా బడ్జెట్

## బీ జె పి మిత్రపక్షాల రాష్ట్రాల కు నిధుల్లో పెద్ద పీట

### తొమ్మిది ప్రాధాన్యాంశాలు..

-పేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

-రూ.2.66 లక్షల కోట్లతో గ్రామాలకు పట్టం

-ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు

-రూ.10 లక్షలలోపు స్వదేశీ విద్యా రుణాలపై 3% వడ్డీ రాయితీ

-మౌలిక వసతులకు ఆకర్షణీయ రుణాలు

-మొబైళ్లు, బంగారంపై సుంకాల తగ్గింపు

-రూ.48.20 లక్షల కోట్లతో నిర్మలమ్మ పద్దు

-విపక్షాల పెదవి విరుపు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

పేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతి.. వికసిత భారత్ లక్ష్యాలుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూ.48.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని ప్రోత్సహించేలా.. దానిని ఎంచుకున్న వారికి మాత్రం కాస్త ఊరట కల్పించారు. పాత విధానంలో ఉన్నవారికి ముఖం చాటేశారు. తగినంత ఉపాధి అవకాశాలు కల్పించలేదన్న కోపంతో గత ఎన్నికల్లో యువత భాజపాకు దూరమైందన్న విషయాన్ని గ్రహించిన ఆర్థికమంత్రి ఈసారి ఆ లోటును భర్తీచేసే ప్రయత్నం చేశారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రాధాన్యమిచ్చారు. ఎంఎస్ఎంఈ రంగానికి ప్రోత్సాహకాలు ప్రకటించి ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు బాటలు వేశారు. ప్రైవేటు సంస్థలు కొత్తగా ఉద్యోగాలు కల్పించినప్పుడు వారికి తొలినెల జీతం తామే చెల్లిస్తామని ప్రకటించి కొత్త సంప్రదాయానికి తెరతీశారు. రైతులపై పెట్టుబడి భారం తగ్గించే ఉద్దేశంతో కోటిమంది రైతులను ప్రకృతి సాగువైపు మళ్లించాలని నిర్ణయించారు. వివరాలు 2 పేజీలో

## పోలవరం, అమరావతిల బాధ్యత మాదే

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

పోలవరం జాతీయ ప్రాజెక్టు.. ప్రతి పైసా మేమే ఖర్చు చేస్తాం

ఇంకెంత కావాలో రాష్ట్రంతో చర్చించి అంతా ఇస్తాం

రాజధానికి కేంద్రం కచ్చితంగా సాయం చేయాలి

రూ.15 వేల కోట్లు ప్రపంచబ్యాంకు, ఇతర సంస్థలతో ఇప్పిస్తాం

**అక్షరవిజేత ఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్‌కు అతి ముఖ్యమైన పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విస్పష్టంగా ప్రకటించారు. బడ్జెట్ తర్వాత జరిగిన విలేకర్ల సమావేశంలో ఈ రెండు అంశాలపై అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందించారు. 'పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి దాని బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంటుంది. దాదాపు అన్ని జాతీయ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వమే అమలు చేస్తుంది. 2014లో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే చేపడుతోంది. ఈ ప్రాజెక్టు ఎత్తు, 2013 చట్టం కింద సహాయ, పునరావాసం, గ్రామాల నుంచి తరలించిన నిర్వాసితులకు చేయాల్సిన చెల్లింపులపై ఇదివరకే ఒక ఒప్పందానికి వచ్చి క్యాబినెట్ నుంచి అనుమతి తీసుకున్నారు. నిర్మాణ పనులు మొదలుపెట్టిన తర్వాత సహాయ, పునరావాస కార్యక్రమాలపై మెల్లమెల్లగా కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఇప్పటి వరకు అంగీకరించిన షరతులకు కేంద్ర ప్రభుత్వం ఎంత వరకు డబ్బులు ఇవ్వాలో అన్నీ ఇస్తాం. ఇప్పుడు కొన్ని సమస్యలు వచ్చాయి. నేను ఆ వివరాల్లోకి వెళ్లడం లేదు. పోలవరం తాను చేపట్టాల్సిన జాతీయ ప్రాజెక్టు అని కేంద్రం ఒప్పుకొంది. అందువల్ల దాన్ని పూర్తి చేయడానికి ఏమేం చేయాలో అంతా మేం చేయాల్సిందే. దానిపై పెట్టే ఖర్చంతా కేంద్ర ప్రభుత్వానిదే. అందువల్ల దానికి గ్రాంట్ ఇస్తున్నారా? రుణం తెస్తున్నారా? అని అడగడానికి ఆస్కారం లేదు. కేబినెట్ ఆమోదించిన మొత్తాన్ని ఇప్పటి వరకూ పూర్తిగా ఇచ్చాం. కొంత అటు, ఇటుగా మిగిలి ఉండొచ్చు. కానీ ఇప్పటి నుంచి.. పోలవరాన్ని ఎంత ఎత్తు వరకు నిర్మించడానికి ఒప్పుకున్నారు, అంత ఎత్తు వరకు తీసుకెళ్లడానికి ఎంతవుతుందో ఆ మొత్తం గురించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పూర్తిగా ఇస్తాం. రాజధాని అమరావతి నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం సాయం చేయాలని విభజన చట్టంలో ఉంది. అందువల్ల దాని నిర్మాణం కోసం మేం కచ్చితంగా సాయం చేయాలి. బడ్జెట్‌లో ప్రకటించిన రూ.15 వేల కోట్లను ప్రపంచబ్యాంకు సాయంతో మేం వివరాలు 2 పేజీలో

## ఏపి హ్యాపీ



### బడ్జెట్‌లో రాష్ట్రానికి భారీగా కేటాయింపులు

### కేంద్ర పెద్దల్ని ఒప్పించి, మెప్పించి సాధించారు

### అన్ని ప్రాంతాల మధ్య సమతౌల్యం సాధించేలా కేటాయింపులు

**ఏపీ అక్షరవిజేత**

ఎలాంటి నాయకుడు పాలకుడైతే రాష్ట్ర అభివృద్ధికి వేగంగా బాటలు పడతాయో తాజా కేంద్ర బడ్జెట్ నిరూపించింది. ఒక నాయకుడి దూరదృష్టి, పట్టుదల, పాలనలో విశేషానుభవం రాష్ట్రానికి ఎలా మేలు చేస్తాయో ఐదేళ్ల విరామం తర్వాత తెలిసొచ్చింది. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి, చూపిన చొరవకు ఫలితం దక్కింది. రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఏం సాధించవచ్చో ఆయన నాలుగో విడత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 50 రోజులు కూడా పూర్తవక ముందే చేసి చూపించారు. కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లోనే రాష్ట్రానికి ప్రాధాన్యమివ్వడం, అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుపై నిర్దిష్ట హామీ లభించడం.. చంద్రబాబు చొరవ వల్లే సాధ్యమైంది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అద్భుత విజయం సాధించడంతో పాటు, తెదేపా 16 లోక్‌సభ స్థానాల్ని గెలుచుకోవడంతో.. కేంద్ర ప్రభుత్వానికి తెదేపా ఎంపీలే ఆయువుపట్టుగా నిలిచారు. అలాంటి సందర్భంలో చంద్రబాబు చాణక్యం ప్రదర్శించారు. ఎన్నికల ముందు భాజపాతో పొత్తు పెట్టుకున్నప్పటి నుంచీ అమరావతి, పోలవరం పూర్తి చేయడం, రాష్ట్రాభివృద్ధే తన ప్రాధాన్యతలని వివరాలు 2 పేజీలో



## ఇది కక్షే!

### తెలంగాణకు నిల్.....

### బడ్జెట్ కేటాయింపులు దారుణం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు దక్కలేదు. పలు ప్రాజెక్టులు, పథకాలకు నిధులివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా దిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతిపత్రం సైతం ఇచ్చారు. రాష్ట్ర ఆర్థికశాఖ కేంద్రానికి విడిగా వివరాలను కూడా పంపింది. అయినా ప్రధాన ప్రాజెక్టులకు నిధులేవీ పెద్దగా రాలేదు. తెలంగాణ ఏర్పడిన తరవాత తొలిసారి రాష్ట్రం నుంచి భాజపా తరఫున 8 మంది లోక్‌సభకు ఎంపికయ్యారు. వారి నుంచి ఇద్దరికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కింది. ఈ నేపథ్యంలో ఈసారైనా నిధులు ఆశించిన స్థాయిలో దక్కుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూసింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను బట్టే రాష్ట్ర బడ్జెట్‌ను ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాంట్ల పద్దు కింద పూర్తిస్థాయిలో నిధులు రాక తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఇటీవల ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర పథకాల ద్వారా అన్ని రాష్ట్రాలకు వివరాలు 2 పేజీలో

# 2024: తెలంగాణకు మొండి చెయ్యే

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో

మొదటిపేజీ తరువాత

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు దక్కలేదు. పలు ప్రాజెక్టులు, పథకాలకు నిధులివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా దిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతిపత్రం సైతం ఇచ్చారు. రాష్ట్ర ఆర్థికశాఖ కేంద్రానికి విడిగా వివరాలను కూడా పంపింది. అయినా ప్రధాన ప్రాజెక్టులకు నిధులేవీ పెద్దగా రాలేదు. తెలంగాణ ఏర్పడిన తరవాత తొలిసారి రాష్ట్రం నుంచి భాజపా తరఫున 8 మంది లోక్‌సభకు ఎంపికయ్యారు. వారి నుంచి ఇద్దరికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కింది. ఈ నేపథ్యంలో ఈసారైనా నిధులు ఆశించిన స్థాయిలో దక్కుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూసింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను బట్టే రాష్ట్ర బడ్జెట్‌ను ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాంట్ల పద్దు కింద పూర్తిస్థాయిలో నిధులు రాక తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఇటీవల ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర పథకాల ద్వారా అన్ని రాష్ట్రాలకు జనాభా నిష్పత్తిలో నిధులు కేటాయించాలని సైతం కోరారు. కానీ అలా రావడం లేదు. ఉదాహరణకు గతేడాది(2023-24)లో అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్‌ఎస్) కింద రూ.4.60 లక్షల కోట్లను కేంద్రం విడుదల చేయగా తెలంగాణకు కేవలం 1.4 శాతం(రూ.6,577 కోట్లు) మాత్రమే వచ్చినట్లు రాష్ట్ర ఆర్థికశాఖ తెలిపింది. కానీ జనాభా ప్రాతిపదికన 3 శాతం కింద దాదాపు రూ.14 వేల కోట్లు రావాలని అంచనా. గతేడాది రాష్ట్ర బడ్జెట్‌లో రూ.41,259 కోట్లు కేంద్రం నుంచి గ్రాంట్లుగా వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. చివరికి అందులో రూ.9,729 కోట్లు రావడంతో పలు శాఖల్లో అనుకున్న విధంగా నిధులు విడుదల కాలేదు. ఈసారి అలా జరగకుండా కేంద్రం నుంచి ఎన్ని నిధులు వస్తాయనే పక్కా అంచనాలతో రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించాలని ప్రభుత్వం కసరత్తు చేసింది. కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే రాష్ట్ర ప్రాజెక్టులు, సంస్థలు, పథకాలకు నిధులేమీ పెద్దగా కేటాయించలేదని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ చుట్టూ ప్రాంతీయ వలయ రహదారికి, హైదరాబాద్‌లో మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టుకు, మూసీ రివర్ అర్బన్ ఫ్రంట్ ప్రాజెక్టుకు... ఇలా ఎన్నింటికో సాయం కోసం కేంద్రానికి ప్రతిపాదనలను సమర్పించినా వాటిలో ఏ ప్రాజెక్టుకూ భారీగా నిధులు దక్కలేదని రాష్ట్ర అధికారులు వివరించారు.

ఎదురు చూపులే...

దాదాపు పదేళ్లుగా విభజన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న తెలంగాణకు ఈ సారి కేంద్ర బడ్జెట్‌లోనూ నిరాశే మిగిలింది. భారీగా యువతకు అవకాశాలు ఉండే కాజీపేట రైల్వేకోచ్‌ల కర్మాగారం, బయ్యారం ఉక్కు కర్మాగారం వంటి పెద్ద ప్రాజెక్టులను విభజన చట్టంలోని 13వ షెడ్యూలులోని పదో అంశంగా చేర్చారు. వాటికి కేంద్రం కరుణిస్తుందని ఆది నుంచి యువత ఎదురుచూస్తోంది. కానీ ఈసారీ మంజూరు కాలేదు. కోచ్‌ల కర్మాగారానికి అవసరమైన భూమి అందుబాటులో ఉంది. కాజీపేటలో రైల్వే జంక్షన్ ఉంది. ఇలా ఎన్నో సానుకూలతలున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఆచరణ సాధ్యం కాదని కేంద్రం ఆది నుంచి వాదిస్తోంది. మరోవైపు ఈ మధ్యకాలంలోనే కోచ్‌ల కర్మాగారాన్ని గుజరాత్‌లో ఏర్పాటు చేసింది.

విశాఖ ఉక్కు కర్మాగారంతో పోల్చితే తక్కువ దూరంలో బొగ్గుగనులు ఉండి, ఇతరత్రా అనుకూలతలున్నా బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం ఇవ్వడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో కర్మాగారం ఏర్పాటు చేయడం వల్ల ఆరు జిల్లాలకు ప్రయోజనం చేకూరేది. బయ్యారానికి సమీపంలో ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని గనులను గుజరాత్‌లోని ఉక్కు కర్మాగారానికి కేటాయించింది. ప్రస్తుతం కిషన్‌రెడ్డి గనుల శాఖ మంత్రి కావడంతో ఈసారి బడ్జెట్‌లో దాని మంజూరుకు ఆటంకాలు తొలగిపోతాయని అందరూ భావించినా సాకారం కాలేదు.

తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో హామీ ఇచ్చి... చివరికి లోక్‌సభ ఎన్నికలకు ముందు గత డిసెంబరులో దానికి సంబంధించిన బిల్లును ఆమోదించింది. విశ్వవిద్యాలయం స్థాపనకు రూ.900 కోట్లు మంజూరు కావాల్సి ఉండగా... ఆ కేటాయింపులు కూడా జరగలేదు.

తెలంగాణలో ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని విభజన చట్టంలో ఉంది. దీనిని పరిగణనలోకి తీసుకొని గత భారాస ప్రభుత్వం పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కోరారు. ఈసారీ అది మంజూరు కాలేదు.

విభజన చట్టం ప్రకారం హైదరాబాద్- వరంగల్, హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక నడవా (కారిడార్)లను మంజూరు చేసి నిధులివ్వాలని పదేళ్లుగా రాష్ట్ర కోరుతోంది. ఈసారీ వాటిని పట్టించుకోలేదు. బెంగళూరు నడవాలో హైదరాబాద్‌ను జత చేస్తామని ప్రకటించింది. దీని వల్ల ప్రయోజనాలు పరిమితమే.

అలాగే కేంద్రం నుంచి వెనుకబడిన ప్రాంత అభివృద్ధి నిధులు రావాలి. పదేళ్లుగా విడుదల చేయడం లేదు.

2019-20 నుంచి 2023-24 సంవత్సరాలకు సంబంధించిన గ్రాంట్లు రూ.1,800 కోట్లు పెండింగులో ఉన్నాయి.

తెలంగాణలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు ఇస్తామని, కొత్త పరిశ్రమలకు ఐదేళ్ల తర్వాత యంత్రాల కొనుగోలుపై పన్ను మినహాయింపులు వర్తిస్తాయని విభజన చట్టంలో చెప్పింది. ఈ లెక్కన రాష్ట్రానికి రూ.పది వేల కోట్లకు పైగా నిధులు రావాలి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి నిధులు అందలేదు.

తెలంగాణకు ఉద్యాన విశ్వవిద్యాలయంపై కేంద్రం హామీ ఇచ్చినా అందుకు చొరవ చూపలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వమే 2014 డిసెంబరు 22న కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం ప్రారంభించింది. దీనికి కేంద్రం నిధులివ్వలేదు. ఏపీలోని విశ్వవిద్యాలయం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు రాలేదు.

విభజన చట్టం కింద నాలుగు వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేయాలి. రామగుండంలో ఎన్టీపీసీ 1,600 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. మిగిలిన 2,400 మెగావాట్లవి ఇంకా ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఈ చట్టప్రకారం జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఇవ్వలేదు. ఐఐఎం, ఐఐటీహెచ్ వంటి ఉన్నత విద్యాసంస్థలను కోరినా కేంద్రం వాటిని మంజూరు చేయలేదు. ఇవే కాకుండా మరెన్నో విభజన హామీలకు కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కలేదు.

# 2024: నవ.. యువ.. పథం

అక్షరవిజేత ఢిల్లీ

మొదటిపేజీ తరువాత

సడలిన పట్టును బిగించే యత్నం

2019 ఎన్నికల్లో భాజపా గెలిచిన 303 సీట్లు 2024 నాటికి 243కు పడిపోవడానికి దారితీసిన కారణాలనువిశ్లేషించుకొని వాటిని సరిదిద్దుకొనే దిశలో ఈసారి బడ్జెట్ తీసుకొచ్చారు. మోదీ మూడోసారి అధికారం చేపట్టడానికి చేయూతనిచ్చిన ఆంధ్రప్రదేశ్, బిహార్, ఒడిశా ప్రజల రుణం తీర్చుకొనే ప్రయత్నం చేశారు. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న బిహార్‌కు రూ.60,000 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా సాధించాలన్న సంకల్పంతో చేనేతకారులు, స్వయం సహాయక సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వీధి వ్యాపారులకు పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, జాతీయ జీవనోపాధి మిషన్, స్టాండప్ ఇండియాల ద్వారా మద్దతు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దేశీయ విద్యాసంస్థల్లో చదువుకోసం తీసుకునే రూ.10 లక్షల్లోపు రుణాలపై 3% వడ్డీ రాయితీ ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) ద్వారా పేదలకు మరో 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు.

కోటిమందికి ఇంటర్న్‌షిప్

మహిళలకు ప్రయోజనం కల్పించే పథకాలకు కొత్త పద్దులో రూ.3 లక్షల కోట్లు కేటాయించారు. గిరిజనుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం 'ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభియాన్'ను ప్రారంభించబోతున్నట్లు నిర్మల ప్రకటించారు. స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందుతున్నవారి వ్యాపార సామర్థ్యాలను పెంచేందుకు వీలుగా ముద్రా రుణాల పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచారు. వచ్చే ఐదేళ్లలో కోటిమంది యువతకు దేశంలోని అగ్రశ్రేణి 500 కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ కల్పించి వారి ఉద్యోగ సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త పథకాన్ని ప్రకటించారు. ఇందుకోసం ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.5వేల భృతి చెల్లించబోతున్నారు. దేశంలో ఐదేళ్లలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం, ఇతర అవకాశాలు కల్పించడానికి రూ.2 లక్షల కోట్లు కేటాయించారు. 100 నగరాల్లో పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. వచ్చే ఐదేళ్లలో పట్టణ పేదల కోసం రూ.10 లక్షల కోట్లతో కోటి ఇళ్లు నిర్మించాలని సంకల్పించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.2.2 లక్షల కోట్లు సమకూర్చాలని నిర్ణయించారు. స్వయం ఉపాధిపై ఆధారపడిన వీధి వ్యాపారులకు మేలు చేసేందుకు వీలుగా ఎంపిక చేసిన నగరాల్లో వచ్చే ఐదేళ్లలో 100 వారపు సంతలు అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు.

మహిళల పేరిట ఆస్తులకు స్టాంపు డ్యూటీ తగ్గింపు

మహిళా సాధికారతను ప్రోత్సహించేందుకు వీలుగా వారి పేర్లపై రిజిష్టరయ్యే ఆస్తులపై స్టాంప్‌డ్యూటీ తగ్గించనున్నట్లు నిర్మల చెప్పారు. వ్యయ సర్దుబాటు నిధి (వయబిలిటీ గ్యాప్ ఫండ్) సమకూర్చి ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించాలని నిర్ణయించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నాలుగో దశ కింద 25వేల గ్రామీణ ఆవాస ప్రాంతాలకు రహదారి అనుసంధానత కల్పించనున్నట్లు ప్రకటించారు. ఒకవైపు అప్పులు, ఆర్థిక లోటును తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తూనే మరోవైపు సామాజిక, ఆర్థిక న్యాయం చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు ఆర్థికమంత్రి ఈ బడ్జెట్ ద్వారా ప్రకటించారు.

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా..

దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి కావాల్సిన ఉపాధి, ఉద్యోగ, మౌలిక వసతులు, నైపుణ్యం, పారిశ్రామికీకరణ లాంటి ప్రధాన అంశాలకు బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రధానమైన మూలధన వ్యయం కోసం ఈ ఏడాది రూ.11.11 లక్షల కోట్లు కేటాయించారు. దేశ ఆర్థిక పురోగతి ఇకపైనా కాంతులీనుతూనే ఉంటుందని నిర్మల చెప్పారు. రాష్ట్రాలూ తమ పరిధిలో మౌలిక వసతులను అభివృద్ధి చేసుకోవడానికి రూ.1.5 లక్షల కోట్ల వడ్డీరహిత రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 2025-26 సంవత్సరంలో విత్తలోటు స్థూల జాతీయోత్పత్తిలో 4.9 శాతం ఉంటుందన్నారు. పర్యావరణానికి పెద్దపీట వేస్తూ అధునాతన 'అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్లు' నిర్మించాలని నిర్ణయించారు. పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించేందుకూ లక్ష్యాలు నిర్దేశించారు. బడ్జెట్ అన్నివర్గాలకు మేలు చేసేలా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. విపక్షాలు మాత్రం ఈ కేటాయింపులపై పెదవి విరిచాయి.

ధరలు తగ్గేవి..

దిగుమతి చేసుకున్న మొబైల్ ఫోన్లు

సెల్‌ఫోన్ ఛార్జర్లు

బంగారం, వెండి, ప్లాటినం

క్యాన్సర్ ఔషధాలు

వైద్య పరికరాలు

తోలు వస్తువులు

రొయ్యలు, చేపల మేత

ఉక్కు, జౌళి

యంత్ర పరికరాలు

ధరలు పెరిగేవి..

సోలార్ మాడ్యూళ్ల తయారీలో వినియోగించే సోలార్ గ్లాస్

అమోనియం నైట్రేట్

నాన్ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులు

అపార అవకాశాలు సృష్టిస్తుంది

# ఫలించిన చంద్రబాబు కృషి

ఏపీ అక్షరవిజేత

మొదటిపేజీ తరువాత

ఎలాంటి నాయకుడు పాలకుడైతే రాష్ట్ర అభివృద్ధికి వేగంగా బాటలు పడతాయో తాజా కేంద్ర బడ్జెట్ నిరూపించింది. ఒక నాయకుడి దూరదృష్టి, పట్టుదల, పాలనలో విశేషానుభవం రాష్ట్రానికి ఎలా మేలు చేస్తాయో ఐదేళ్ల విరామం తర్వాత తెలిసొచ్చింది. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి, చూపిన చొరవకు ఫలితం దక్కింది. రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఏం సాధించవచ్చో ఆయన నాలుగో విడత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 50 రోజులు కూడా పూర్తవక ముందే చేసి చూపించారు. కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లోనే రాష్ట్రానికి ప్రాధాన్యమివ్వడం, అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుపై నిర్దిష్ట హామీ లభించడం.. చంద్రబాబు చొరవ వల్లే సాధ్యమైంది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అద్భుత విజయం సాధించడంతో పాటు, తెదేపా 16 లోక్‌సభ స్థానాల్ని గెలుచుకోవడంతో.. కేంద్ర ప్రభుత్వానికి తెదేపా ఎంపీలే ఆయువుపట్టుగా నిలిచారు. అలాంటి సందర్భంలో చంద్రబాబు చాణక్యం ప్రదర్శించారు.

ఆర్భాటం లేకుండానే.. అనుకున్నది సాధించారు!

ఎన్నికల ముందు భాజపాతో పొత్తు పెట్టుకున్నప్పటి నుంచీ అమరావతి, పోలవరం పూర్తి చేయడం, రాష్ట్రాభివృద్ధే తన ప్రాధాన్యతలని చంద్రబాబు వారికి విస్పష్టంగా చెబుతూ వచ్చారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే రెండుసార్లు దిల్లీ వెళ్లారు. హంగూ ఆర్భాటం లేకుండా ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా సహా ఇతర కేంద్ర మంత్రుల్ని కలిశారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఎంత విధ్వంసం జరిగిందో, రాష్ట్రానికి ఇప్పుడేం కావాలో వివరించారు. వారిని మెప్పించి, ఒప్పించారు. మొదటి సంవత్సరమే, మొదటి కేంద్ర బడ్జెట్‌లోనే అనుకున్నవి సాధించారు. పోలవరం ప్రాజెక్టుకు 2014-15 సంవత్సరం లెక్కల ప్రకారమే నిధులిస్తామని, రూ.14 వేల కోట్లే ఇస్తామని, సహాయ, పునరావాసం తమ బాధ్యత కాదని సంకేతాలిస్తూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రాజెక్టును పూర్తి చేసేందుకయ్యే మొత్తం ఖర్చును తామే భరిస్తామని నిర్దిష్ట హామీ ఇచ్చింది. అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు, అవసరమైతే మరింత సాయం అందజేసేందుకు అంగీకరించింది. ఇవన్నీ కేవలం చంద్రబాబు చొరవతోనే సాధ్యమయ్యాయి.

అమరావతికి ఆయువు

రాజధాని అమరావతిలో గతంలో చంద్రబాబు ప్రభుత్వం రూ.9 వేల కోట్లకు పైగా వెచ్చించి, వివిధ పనులు చేపట్టింది. జగన్ అధికారంలోకి వచ్చాక వాటిని ఎక్కడివక్కడ ఆపేశారు. రాజధానిని అడవిలా మార్చేశారు. జగన్ ప్రభుత్వం అంతగా విధ్వంసం చేసిన రాజధాని నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యమేనా? అన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి తెస్తారు? నిండా అప్పుల్లో కూరుకుపోయిన పరిస్థితుల్లో రాజధానిని చంద్రబాబు ప్రభుత్వం నిర్మించగలదా వంటి అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. అలాంటి పరిస్థితుల్లో తొలి సంవత్సరానికే అమరావతికి రూ.15 వేల కోట్లు ఆర్థిక సాయం సాధించడం అసాధారణం. ఆ మొత్తం ఖర్చు పెడితే అమరావతిలో అసంపూర్తిగా ఉన్న భవనాల్ని కొలిక్కి తేవచ్చు. ప్రధాన మౌలిక వసతులన్నీ సమకూర్చవచ్చు. మరో రూ.10 వేల కోట్లు ఖర్చు పెడితే.. అమరావతి నగర నిర్మాణం ఒక స్థాయికి వచ్చేస్తుంది. అమరావతి నిర్మాణం అసాధ్యమని చెప్పేవారందరి నోళ్లూ ఈ దెబ్బతో మూతపడతాయి.

ఇక పారిశ్రామికాభివృద్ధి పరుగులు

రాష్ట్ర విభజనతో మెజారిటీ పరిశ్రమలు, ఆదాయ వనరులన్నీ తెలంగాణకు వెళ్లిపోయిన నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్‌లో, మరీ ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో పరిశ్రమల అభివృద్ధికి 2014-19 మధ్య చంద్రబాబు కృషి చేశారు. అనంతపురం జిల్లాకు కియా వంటి పరిశ్రమను తెచ్చి, రేణిగుంటలో ఎలక్ట్రానిక్ క్లస్టర్లు పెట్టి, ఓర్వకల్లును పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు 20 వేల ఎకరాల భూమి సేకరించి.. కొత్త ఆశలు రేకెత్తించారు. దాన్ని మరింత సుస్థిరం చేసేలా, రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా మార్చేలా ఇప్పుడు మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే, తొలి కేంద్ర బడ్జెట్‌లో అడుగులు పడ్డాయి. విశాఖ- చెన్నై, హైదరాబాద్- బెంగళూరు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిర్దిష్టమైన హామీలు ఇచ్చేలా చంద్రబాబు కృషి చేశారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు.. తీపికబురు!

గత కొన్నేళ్లుగా కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడల్లా..'ఆంధ్రప్రదేశ్‌కు ఈసారీ మొండిచెయ్యే' అని పతాక శీర్షికలతో వార్తలు రాసేందుకు అలవాటు పడిపోయిన పత్రికలు ఈసారి కొత్త శీర్షికలు వెతుక్కోవాల్సి వచ్చింది. కేంద్ర

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పట్టణ కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు శేరి బాల నారాయణ గుప్త



అక్షర విజేత, కొమురవెల్లి: వానకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు శేరి బాల నారాయణ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా బాల నారాయణ గుప్త మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. నిలువ నీటిలో అబేట్ వేయాలన్నారు. ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండ్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. తడి, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. దోమల వ్యాప్తితో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్, క్లోరైడ్ పిచికారీ చేయాలనీ మున్సిపల్ అధికారులను కోరారు.

## రైతు బీమా కు రైతులు దరఖాస్తులు చేసుకోవాలి

### పిట్లం ఏవో కిషన్



అక్షర విజేత పిట్లం. పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పిట్ల మండలం వ్యవసాయ అధికారి కిషన్ ఆగస్టు 5వ తేదీ లోపు అర్హులైన రైతులందరూ రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని పిట్లం మండల ఏవో కిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 28,2024 ధరణి పోర్టల్ లో రిజిస్టర్ చేసుకొని డిజిటల్ పట్టా పొందిన రైతులు రైతు బీమా దరఖాస్తుకు అర్హులని ఏవో తెలిపారు.వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని,ఆయా గ్రామాల ఏఈఓలకు గానీ పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డు జీరాక్సు,నామిని ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జీరక్స్ లను ఇవ్వాలని తెలిపారు.

## మొక్కలను నాటిన పిట్లం ఎంపిడివో కమలాకర్




అక్షర విజేత పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గద్ద గుండు తాండ వద్ద గల అటవీ ప్రాంతంలో మంగళవారం పిట్లం మండల ఎంపీడీవో కమలకర్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని,వాటిని సంరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో శివ,పిట్లం గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి,ఉపాధి హామీ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# టిసిసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్



అక్షర విజేత మహేశ్వరం
తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్జీవో రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా మహేశ్వర%శీ% మండలంలోని మహేశ్వం గ్రామానివాసి తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాది గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ ని ఎన్నిక చేసినట్టు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. సోమవారం తెలంగాణ టిసిసి కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్లో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, జాతీయ సమైక్యత, న్యాయపరమైన శిబిరాలలో పాల్గొన్నారు. న్యాయ శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ లో ఎల్ఎల్ఎం పీజీ పట్టా పొందారు. గతంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 104 లో న్యాయ సేవలు అందించారు. సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, కంపెనీ, వినియోగదారుల ఫోరం, లేబర్ కోర్టు, బ్యాంకింగ్ ట్రిబ్యునల్ మరియు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు లో ఎంతో ప్రఖ్యాతి పొందారు. గ్రామీణ ప్రాంత యువతకు, విద్యార్థులకు విద్యావ్యాప్తికై ఉచిత విద్యాబోధన, న్యాయ సలహాలు అందిస్తూ వారిని చైతన్యవంతం చేస్తున్నారు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడిగా విద్యార్థి విభాగంలో చురుకుగా తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్నారు.ప్రముఖ ప్రభుత్వ బ్యాంకింగ్ సంస్థలకు, ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థలకు ప్యానల్ అడ్వైజర్ గా మరియు న్యాయ సలహాదారులుగా ఉన్నారు. ప్రస్తుతం హిందూ ఆచార్య సభ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా, మహేశ్వరం మండల్ ముదిరాజ్ సంఘం ప్రచార కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సభ్యులు, గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్.కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇలా ఉంటే బడికి వెళ్ళేది ఎలా

### నానా అవస్థలు పడుతున్న విద్యార్థులు

### ఈ సమస్య పరిష్కారం అవుతుందా?





గోపాలపురం అక్షర విజేత
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవస్థలు పడుతున్న విద్యార్థులు ఒకపక్క భారీ వర్షాలు అయినా ఆ వర్షాల్లో స్కూలుకు వెళ్దామంటే. వెళ్లే దారిలో వర్షపు నీరు మురుగునీరు రోడ్డుపై చేరి గత దశాబ్ద కాలంగా దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికి సైతం హైస్కూల్ రహదారి చెరువును తలపిస్తుంది ఈ రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో చుట్టుపక్కల నివాస గృహాల నుండి వాడకం నీరు మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తుంది పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది ఇదే నీటిలో నడుస్తూ స్కూలుకు వెళ్ళవలసి వస్తుంది, చాలామంది విద్యార్థులు ఉపాధ్యాయులు మురుగు నీరు లో నడుచుకుంటూ వెళితే ఏమి రోగాలు వస్తాయోనని భయపడుతున్నారు. అయినా పాలకులకు అధికారులు కనీసం స్పందించకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఏదో విధంగా స్కూలుకు చేరుకుంటే స్కూలు ముఖద్వారం వద్ద ఎర్రమట్టి విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఉంది ఇది చిత్తడిగా తయారై బురదమయంగా ఉండటంతో విద్యార్థులు నాన ఫీట్లు చేస్తూ తరగతి గదిలోకి చేరుకుంటున్నారు ఈ విషయంపై సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వలన ఇటువంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాలకు వెళ్లడానికి ఎదురయ్యే ఇబ్బందులను తొలగే విధంగా ఏర్పాటు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# జనసైనికుల సంక్షేమమే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రధాన లక్ష్యం

### గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు



గోపాలపురం అక్షర విజేత,
జనసేన కార్యకర్తలు వీర మహిళల సంక్షేమమే తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రధాన ద్యేయమని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు పేర్కొన్నారు దేవరపల్లిలో ఇటీవల మృతి చెందిన జన సైనికుడు కోట సురేష్ కుటుంబానికి 5 లక్షల రూపాయలు చెక్కును సువర్ణ రాజు జనసేన నేతలు అందజేశారు ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ దేవరపల్లి కి చెందిన జన సైనికుడు కోట సురేష్ మృతి చెందాడని అన్నారు విషయం తెలుసుకున్న వెంటనే తనతో పాటు జనసేన నేతలు కుటుంబాన్ని పరామర్శించి 25వేల రూపాయలు దహన ఖర్చుల నిమిత్తం అందజేశామని అన్నారు జనసేనలో ఎంతో చురుగ్గా పాల్గొనే సురేష్ చనిపోవడం బాధాకరమైన అన్నారు జనసేన క్రియాశీలక సభ్యత్వం 500 రూపాయలు అని మిగిలిన 1500 రూపాయలు పార్టీ జనసేన 2000 రూపాయలతో ప్రతి జనసైనికునికి ఇన్సూరెన్స్ చేయటం జరుగుతుందన్నారు ఇందులో భాగంగానే కోట సురేష్ భార్య పుష్ప కు ఐదు లక్షల రూపాయలు అందజేశామని తెలిపారు 2021 లో తమ పార్టీ అధినేత కార్యక్రమం మృతి చెందిన జన సైనికుని కుటుంబాన్ని పరామర్శించారని ఆ సందర్భంలో జనసైనికులకు మంచి చేయాలని ఆలోచన వచ్చింది అని అన్నారు దాని ఫలితమే ఇన్సూరెన్స్ పథకం అని అన్నారు మూడు సంవత్సరాలలో 17 కోట్ల రూపాయలు ఇన్సూరెన్స్ కింద అందజేశామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు 80 మంది జన సైనిక కుటుంబాలకు నాలుగు కోట్ల రూపాయలు పార్టీ కార్యాలయంలో అందజేసినట్లు సువర్ణ రాజు తెలిపారు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు నాలుగు విడతల భాగంగా 10 లక్షల మందిని సభ్యత్వ నమోదులో చేర్చుకోవడం జరుగుతుందని అన్నారు తనకు ఆర్థిక సహాయం చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రధాన కార్యదర్శి కె నాగబాబుకు కృతజ్ఞతలు తెలిపిన కోట సురేష్ భార్య పుష్ప. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాటన్ గణేష్, దేవరపల్లి పార్టీ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు, పార్టీ ఉపాధ్యక్షుడు చేపట్టి శివ నాగ ప్రసాద్, కృష్ణ పాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్, జనసేన పార్టీ నాయకులు పసుపులేటి శివ నాగ ప్రసాద్, పప్పు వెంకట రామారావు, అడబాల మణికంఠ, సూరిశెట్టి బాలు, సిద్ధా తా త అబ్బాయి, జజిమొగ్గల శ్రీనివాస్, కాజా మొహిద్దిన్, దుగ్గిన లీలా గంగాధర్ నాయుడు, మామిడిపల్లి సంపత్, పోలుమాటి నాని, కడిమి సత్యనారాయణ, మల్ల బత్తుల శివ , తదితర జన సైనికులు పాల్గొన్నారు

# జీవీఎంసీ నూతన కమిషనర్ గా పి సంపత్ కుమార్ (ఐఏఎస్)





అక్షర విజేత విశాఖ బ్యూరో:: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా పి సంపత్ కుమార్ (ఐఏఎస్) మంగళవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్ లో జీవీఎంసీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు,2016 బ్యాచ్ కు చెందిన ఈయన కు విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది, ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, అలాగే పలువురు జీవీఎంసీ అధికారులు సిబ్బంది కమిషనర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జీవీఎంసీ నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన కార్పొరేటర్లు



అక్షర విజేత  విశాఖ బ్యూరో:: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా మంగళవారం బాధ్యతలు చేపట్టిన ఈ సంపత్ కుమార్ (ఐఏఎస్) ను జనసేన ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవిందరెడ్డి, కార్పొరేటర్లు కందుల నాగరాజు, మహమ్మద్ సాదిక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధికై కమిషనర్ కు మా సహాయ సహకారాలను మా వంతు బాధ్యతగా ఎల్లప్పుడూ అందజేస్తామని అన్నారు.

## నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన మూర్తి యాదవ్



అక్షర విజేత  విశాఖ బ్యూరో:: గ్రేటర్ విశాఖకు నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పి వసంత కుమార్ (ఐఏఎస్) ను గ్రేటర్ విశాఖ జనసేన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ మీ హాయంలో విశాఖ నగరం అభివృద్ధి పదంలో నడవాలని కమిషనర్ ను ఉద్దేశించి అన్నారు.

## నూతన కమిషనర్ ను కలిసిన బెహరా



అక్షర విజేత  గోపాలపట్నం:: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పి వసంత్ కుమార్ (ఐఏఎస్) ను వైఎస్ఆర్సీపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు తో పాటు 92 వ వార్డు వైఎస్ఆర్సీపి అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు ఉన్నారు.



## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలో ని వివిధ గ్రామాల ప్రజలు తగు జాగ్రత్తలుతీసుకొని వానకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు తెలిపారు.ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ రావు మాట్లాడుతూ ఎంపీడీఓ,మండల పంచాయతీ ఆఫీసర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రామాలలో ప్రతి రోజు పరివేక్షణ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలనీ పరిసరాల శుభ్రంగా వుండేలా చేరియాలు తీసుకోవాలని కోరడమైనది.మలేరియా,డెంగ్యూ, చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది గ్రామాలలో పరివేక్షణ చేస్తూ నీటి నిల్వలు లేకుండ జాగ్రత్తలు తీసుకొవాలని ప్రజలకు వివరించాలని ప్రజల ను అప్రమత్తం చేయాలనీ వైద్య సిబందికి మరియు వైద్య అధికారులకు కోరడమైనది.నిలువ నీటిలో బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు.ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని,దోమతెరలు వాడుకోవాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇండ్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు.తడి,పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.దోమల వ్యాప్తితో డెంగీ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు.ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై పారిశు ధ్య కార్మికులు,సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్,క్లోరైడ్ పిచికారీ చేయాలనీ గ్రామ పంచాయతీ అధికారులను చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు మండల అధికారులను కోరారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలో ని వివిధ గ్రామాల ప్రజలు తగు జాగ్రత్తలుతీసుకొని వానకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఎంపీడీఓ,మండల పంచాయతీ ఆఫీసర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రామాలలో ప్రతి రోజు పరివేక్షణ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలనీ పరిసరాల శుభ్రంగా వుండేలా చేరియాలు తీసుకోవాలని కోరడమైనది.మలేరియా,డెంగ్యూ, చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది గ్రామాలలో పరివేక్షణ చేస్తూ నీటి నిల్వలు లేకుండ జాగ్రత్తలు తీసుకొవాలని ప్రజలకు వివరించాలని ప్రజల ను అప్రమత్తం చేయాలనీ వైద్య సిబందికి మరియు వైద్య అధికారులకు కోరడమైనది.నిలువ నీటిలో బ్లీచింగ్ పౌడర్ వేయాలన్నారు.ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని,దోమతెరలు వాడుకోవాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇండ్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు.తడి,పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.దోమల వ్యాప్తితో డెంగీ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు.ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై పారిశు ధ్య కార్మికులు,సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్,క్లోరైడ్ పిచికారీ చేయాలనీ గ్రామ పంచాయతీ అధికారులను చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మండల అధికారులను కోరారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : చారకొండ బాబు (సి సి ఆర్ )



అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలో ని వివిధ గ్రామాల ప్రజలు తగు జాగ్రత్తలుతీసుకొని వానకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కౌన్సిల్ ఫర్ సిటీజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి చారకొండ బాబు తెలిపారు.ఈ సందర్భంగా చారకొండ బాబు మాట్లాడుతూ ఎంపీడీఓ,మండల పంచాయతీ ఆఫీసర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రామాలలో ప్రతి రోజు పరివేక్షణ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలనీ పరిసరాల శుభ్రంగా వుండేలా చేరియాలు తీసుకోవాలని కోరడమైనది. మలేరియా,డెంగ్యూ,చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది గ్రామాలలో పరివేక్షణ చేస్తూ నీటి నిల్వలు లేకుండ జాగ్రత్తలు తీసుకొవాలని ప్రజలకు వివరించాలని ప్రజల ను అప్రమత్తం చేయాలనీ వైద్య సిబందికి మరియు వైద్య అధికారులకు కోరడమైనది.నిలువ నీటిలో బ్లీచింగ్ పౌడర్,అయిల్ బాల్స్ వేయాలన్నారు.ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని,దోమతెరలు వాడుకోవాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇండ్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు.తడి,పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.దోమల వ్యాప్తితో డెంగీ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు.ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై పారిశు ధ్య కార్మికులు,సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్,క్లోరైడ్ పిచికారీ చేయాలనీ గ్రామ పంచాయతీ అధికారులను కోరడమైనది.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అప్పంపల్లి ప్రత్యేక అధికారి, శ్రీశైలం.





అక్షర విజేత/మరికల్/ధన్వాడ:
మరికల్ :వానకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అప్పంపల్లి ప్రత్యేక అధికారి డి.శ్రీశైలం తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి జ్యోతి తో పాటు,మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ,చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు.నిలువ నీటిలో అబేట్ వేయాలన్నారు. ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండ్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. తడి, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. దోమల వ్యాప్తితో డెంగీ,మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై గ్రామపంచాయతీ సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్, క్లోరైడ్ పిచికారీ చేయించారు.

## అసెంబ్లీలో వంశీకృష్ణ ప్రసంగం అమోఘం



అక్షర విజేత  విశాఖ బ్యూరో:: అసెంబ్లీలో తన తొలి ప్రసంగంలోనే దక్షిణ నియోజకవర్గంలో గల పలు సమస్యలపై అలాగే నగర సమస్యల పైన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చర్చించారు, మొదటిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టిన వంశీకృష్ణ ప్రసంగిస్తూ నగరంలో రోడ్లు, యూజీడి వ్యవస్థను గత ప్రభుత్వం సర్వనాశనం చేసిందని, డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, యు సి డి స్ పనులపై సమీక్ష నిర్వహించాలని, తన ప్రసంగంలో ప్రభుత్వాన్ని కోరారు, అలాగే నగర పరిధికి సంబంధించిన పలు అంశాలను అసెంబ్లీలో లేవనెత్తారు, గత ప్రభుత్వంలో కాలువలు రోడ్లు సర్వనాశనం అయ్యాయని, వర్షాకాలం రావడంతో నియోజకవర్గం లో డ్రైనేజ్ సమస్యలు పునరావృతం అవుతున్నాయని, చిన్నచిన్న వర్షాలకి నియోజకవర్గం లో చాలా ప్రాంతాలు నీట మునుగుతున్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలని సంబంధిత శాఖ మంత్రివర్యులు ను ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం బహుకరణ



అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ ఎంపీడీవో ఇన్చార్జ్ నీలిమ కు అందజేశారప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర బిఆర్అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించినఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆరె కంటి యేసయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర ఆంజనేయులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫీసులో ప్రతి డిపార్ట్మెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని వారు గత కొంతకాలంగా ప్రతి గవర్నమెంట్ ఆఫీసులలో అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరిస్తున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది

## ఆడ శిశువును దత్తత తీసుకున్న విశాఖపట్నం దంపతులు



అక్షర విజేత సిద్దిపేట

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సిద్దిపేట జిల్లాలో మంగళవారం రోజున ఆడ శిశువును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లాకు చెందిన దంపతులకు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ చేతుల మీదుగా అధికారికంగా దత్తతను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ తల్లిదండ్రులతో మాట్లాడుతూ అమ్మాయిని బాగా చదివించాలి తనకు ఇష్టమైన రంగంలో ప్రోత్సహం ఇవ్వాలి అమ్మాయి బంగారు భవిషత్ కు బాట వేసే పూర్తి బాధ్యత మీదే అని చెప్పడం జరిగింది మరియు జిల్లాలోని పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలనుకుంటే సిద్దిపేటలో గల శిశు గృహ/ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని తద్వారా ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మరియు శిశు గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట...అంగన్వాడి బాట



అక్షరవిజేత,తొర్రూరు మహబూబాబాద్ ప్రతినిధి:

మండలం మాటేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాం లో ఐసిడిఎస్ (ఏ. సి.డీ.పి. ఒ)జి.ఇందిరమ్మ మాట్లాడుతూ పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లకు పంపించాలని తల్లిదండ్రులను మరియు గ్రామస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రీ స్కూల్ కార్యక్రమాలను వినియోగించుకొని పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించడమే అంగన్వాడి యొక్క లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ జి. సునీత గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బొంతుపల్లి అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రీ స్కూల్ యూనిఫార్మ్స్ ఇవ్వడం జరిగింది అని అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం మరియు చట్ట ప్రకారం నేరం.

### రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి.

అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియపరచడం గురించి మైనర్ డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్



నిబంధనలు పాటించాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు.సిపిఆర్ చేసి ఎలా బతికించవచ్చు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు యాక్సిడెంట్ జరిగినప్పుడు ప్రథమ చికిత్స ఎలా చేయాలి ప్రాణాలు ఎలా కాపాడుకోవాలి ఎవరైనా వ్యక్తులు అపస్మారక స్థితికి పోతే సిపిఆర్ చేసి ఎలా బతికించవచ్చు తదితర అంశాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు ప్రాక్టికల్ గా చేసి చూపించి అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదం జరిగితే మొదటి గంట గోల్డెన్ ఎవరని దగ్గరలో ఉన్న ఆసుపత్రికి క్షతగాత్రులను తరలిస్తే బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కమిషనర్ పట్టణంలోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని,వర్మి కంపోస్ట్ యార్డ్ పలు ప్రాంతాల్లో పర్యటించారు.



అక్షర విజేత సిద్దిపేట

వీధి కుక్కలు నివాసితులకు మరియు రవాణా దారులకు ప్రధాన ఆందోళన కలిగిస్తున్నాయని అనేక ఫిర్యాదులు అందడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి .ఎనుముల రేవంత్ రెడ్డి %ద% సీ డి ఎం ఏ ఆదేశాలమేరకు చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు అనుమతితో కమిషనర్ ప్రసన్న రాణి వాటిని అదుపు చేయుటకు శునకాల జనన నియంత్రణ జరిపే ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎ బి సి లోని ఆపరేషన్ థియేటర్,ఆపరేషన్ అనంతరం సంరక్షణ పరిచే గదులను పరిశీలించారు. 2022 సంవత్సరం వరకు శునకాల జనన నియంత్రణ జరిపి ప్రస్తుతం వాడకంలో లేకపోవడంతో శునకాల జనన నియంత్రణ కొరకు మరల తిరిగి ప్రారంభించుటకు తేది : 24 తారీకు-07 నేల- రోజున మధ్యాహ్నం 3 గంటలకు పురపాలక సంఘంలో.ఎన్ జి ఓ లు,ప్రైవేట్ ఏజెన్సీ , వెటరినరి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో విద్యుత్,నీటి సంబంధిత సమస్యలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. అన్ని గదులను శుభ్రం చెపించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. 6 వ వార్డులోని వర్మీ కంపోస్ట్ యార్డ్ ని పరిశీలించారు. తడి చెత్త ద్వారా ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించి 60 నుండి 90 రోజుల వరకు తయారైన ఎరువును విక్రయిస్తున్నారు అని రిజిష్టర్ నీ తనిఖీ చేశారు. కూరగాయలు,ఆకులు వంటి చెత్త ను చిన్న చిన్న ముక్కలుగా చేసి చాపర్ మిషన్ సరిగా పని చేస్తుందా అని మిషన్ లో చెత్త వేపించి పరిశీలించారు. ఎరువు ఎప్పటికప్పుడు విక్రయించాలని ఆదేశించారు.అనంతరం హౌజింగ్ బోర్డ్ లో ఇంటి పక్కన ఉన్నటువంటి 12 ఫీట్ రోడ్డును ఆక్రమించి, మిషన్ భగీరథ పైప్ లైన్ పైన సిమెంట్ పలకలతో రోడ్డు ఆక్రమణ చేశారన్న ఫిర్యాదు మేరకు పరిష్కారానికై నేరుగా కమిషనర్ గారు వెళ్లడం జరిగింది. వెంటనే చుట్టూ పక్కల గృహాల వారి డాక్యుమెంట్ లను, మున్సిపల్ మ్యాప్ పరిశీలించి ఆక్రమణకు గురైనట్లైతే వెంటనే నోటీసులు జారీ చేసి తొలగించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశించారు.

32 వ వార్డులోని ఎర్ర చెరువు కట్ట వద్ద చౌడలమ్మ దేవాయలం నిర్మాణ పనులు స్లాబ్ స్థాయిలో ఉండగా అట్టి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కమిషనర్ గారిని యాదవ సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాలలో అమ్మ ఆదర్శ



పాఠశాల ద్వారా నిర్మించిన మూత్ర శాలలను,నీటి ట్యాప్ ఏర్పాట్లను,విద్యుత్ పనులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ రోజు పాఠశాలకు వస్తున్నారా,మధ్యాహ్న భోజనం బాగుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట శాలలో బోజన తయారీని పరిశీలించారు. భోజనాలు తయారు చేస్తున్న వారితో మాట్లాడారు మీరు ఎస్ ఎస్ హెచ్ జి మెంబెర్స్ కదా ఎంత మంది వంట తయారు చేస్తారు, రోజు పిల్లలకు సమయానికి భోజనాలు అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థుల కోసం తయారు చేసిన రాగి అంబలిని తాగి బాగుందన్నారు. కార్యక్రమంలో రంజిత్,అన్వేష్ రెడ్డి (ఎ ఇ లు ) దేవరాజు (టి పి ఓ ),సతీష్,వనిత,మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్ లు)పయ్యావుల పూర్ణిమ ఎల్లం యాదవ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులను అవమానించిన స్మిత సభర్వాల్ కు ఐఏఎస్ గా కొనసాగే హక్కు లేదు

## వికలాంగులకు క్షమాపణ చెప్పే వరకు ఉద్యమం

అక్షరవిజేత,కంగ్టి :

లితెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జిలిల్ రుస్తుం వికలాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మిత సభర్వాల్ కు ఎక్కడిదని,వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చర్య తీసుకోవాలని తెలంగాణ వికలాంగుల సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ రుస్తుం డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా చెలామణి అవుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వ సర్వీస్లలో రిజర్వేషన్స్ అవసరం లేదని ప్రకటించడం ఆమె అహంకారంకు నిదర్శనం అన్నారు.





విజేత
బుధవారం జూలై 24,2024






## ఆర్థిక సహాయం అందజేసిన డోర్నకల్ సిఐ,ఎస్ఐ

### -పోలీసులు ఓచ్చే...బియ్యం ఓచ్చే...కరెంటు ఓచ్చే



అక్షర విజేత :మహబూబాబాద్ ప్రతినిధి,(డోర్నకల్)
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లచర్ల గ్రామం లో నివాసం ఉంటున్న సూరబోయిన రాములమ్మ (%ఖ్సవ% 80) ఎవరు పట్టించుకోని పరిస్థితి లో ఉందని తెలుసుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %శ్రూ% గారి ఆదేశాలమేరకు డోర్నకల్ సీఐ ఉపేందర్, ఎస్.ఐ సంతోష్ తనకు ఒక నెలకు సరిపోయే విధంగా బియ్యం,రేషన్ అందించడం జరిగింది.అదే విధంగా కరెంటు లేక చీకటిలో ఇబ్బంది పడకుండా కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి కరెంటు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.రెండు రోజుల్లో పూర్తి కరెంటు కనెక్షన్ ఇప్పిస్తామన్నారు.ప్రతీ నెల కావలసిన రేషన్ అందిస్తాం అని సీఐ ఉపేందర్ హామీ ఇచ్చారు.

## స్మిత సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

### సిపిఐ ఎం పార్టీ అచ్చంపేట మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డిమాండ్

అక్షర విజేత:అచ్చంపేట



కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగాల్లో వికలాంగుల కోటపై స్మితా సబర్వాల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను సిపిఐఎం అచ్చంపేట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సిపిఐఎం అచ్చంపేట మండల్ కార్యదర్శి ఎస్.మల్లేష్ మాట్లాడుతూ.ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదని వైకల్యాలు శక్తి సామర్థ్యాలు మేధో శక్తి పై ప్రభావం చూపబోవని స్పష్టం చేసింది స్మిత సబర్వాల్ ఓ ఐఏఎస్ అధికారిగా వికలాంగులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమె స్థాయిని దిగజారుస్తుందని అన్నారు.బ్రెయిలీ లిపిని అందించిన లూయిస్ బ్రెయిలీ మొదలుకొని అనేకమంది సివిల్ సర్వెంట్లు రాజకీయవేత్తలు డాక్టర్లు వారి వారి రంగాలలో వారి శక్తి సామర్థ్యాలను చాటుతూ ఉన్నత స్థాయి సేవలు అందిస్తున్నారు.వాస్తవం మన కండ్ల ముందు ఉంది కదా అని తెలిపారు.వికలాంగుల మనోభావాలను దెబ్బ తినేలా చేసిన ఈ వ్యాఖ్యలను వెంటనే ఆమె వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వీరాభిమానానికి దక్కిన అరుదైన గౌరవం

### చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మహమ్మద్ రఫీ



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండ్ర సత్తన్న వీరాభిమాని మహమ్మద్ రఫీ చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. మహమ్మద్ రఫీ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావుకు నమ్మిన బంటుగా గత 15 సంవత్సరాల నుండి కష్టకాలంలో సైతం సత్యనారాయణ రావు వెంటే ఉండి 2023 శాసనసభ ఎన్నికల్లో గండ్ర సత్తన్న ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించడంలో ఎనలేని కృషి చేశాడని, అతని కృషిని గుర్తించిన అధిష్టానం అతనికి చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించింది. ఈ సందర్భంగా నూతనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలపై చూపిస్తున్న ప్రేమభిమానాలా పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు.

### అందరిని అన్ని విధాలా ఆదుకుంటాం మంత్రి పొంగులేటి



అక్షర విజేత అశ్వారావుపేట
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ. కలిసిఇటీవల కురిసిన భారీ వర్షాల వలన అశ్వారావుపేట మండలం, గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టు అధిక వరద ప్రభావంతో తెగిపోవడం జరిగింది. ఈరోజు సంబంధిత అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి పర్యటించిన రాష్ట్రమంత్రి పొంగులేటి. తెగిపోయిన ప్రాజెక్టును ముంపు ప్రాంతాలను పరిశీలించి, వరద ముంపు బాధితులను స్వయంగా కలుసుకొని పరామర్శించి అండగా నిలబడతామని. హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తుఫాన్ కారణంగా ఔట్ ఫ్లో కంటే ఇన్ ఫ్లో అధికంగా ఒకేసారి వచ్చినందువలన ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినా సరే నీటి ప్రభావం ఎక్కువై తెగిపోవడం జరిగినదని తెలిపారు.అదేవిధంగా త్వరలోనే ప్రాజెక్టును అత్యంత నాణ్యతతో నిపుణుల పర్యవేక్షణలో శాశ్వత మరమ్మత్తులు చేయించి ఆయకట్టు రైతులకు పూర్తి వినియోగంలోకి తీసుకొస్తామని తెలియజేశారు. అలాగే రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఇసుక మేటలు వేసిన వ్యవసాయ భూములలో ఇసుక మేటలు తొలగించి రైతులను ఆదుకొని అండగా నిలబడాలని అధికారులను ఆదేశించారు. అలాగే నష్టపోయిన ప్రతి రైతుకు భూమి పాస్ బుక్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని తెలియజేశారు. వరద ప్రవాహంలో మరణించిన పశువులకు కూడా పరిహారం అందిస్తామని, ఇప్పుడు వ్యవసాయం చేసే ప్రతి రైతుకు వారు ఏ పంట వేసుకున్న ఆ విత్తనాలను ఉచితంగా అందిస్తామని తెలిపారు, అలాగే వరద ప్రవాహంలో ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని వరద ప్రమాద నిర్వాసితులకు ప్రభుత్వం త్వరలో ఇచ్చే ఇండ్ల కంటే ప్రత్యేకంగా అదనంగా ఇండ్లు మంజూరు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. నండ్రు రమేష్. కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఉప్పునుంతల ఎస్సై లెనిన్

అక్షర విజేత:అచ్చంపేట



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఉప్పునుంతల మండల ఎస్సై లెనిన్ అన్నారు.మంగళవారం నాడు ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామం ఎస్సీ కాలనీ లో పర్యటించారు.పూరీ గుడిసెలు,మట్టి మిద్దెలలను సందర్శించి అందులో ఉంటున్న కుటుంబాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై లెనిన్ మాట్లాడుతూ.వర్షాల కారణంగా గుడిసెలు,మట్టి మిద్దెలలో ఉండరాదని అవసరమైతే గ్రామంలో ప్రభుత్వ భవనంలో ఉండాలని సూచించారు.గ్రామంలో ఉన్న నాయకులకు సూచిస్తూ గ్రామాల్లో ఇండ్లు లేని పేదలను గుర్తించి ఇలాంటి వారికి ముందుగా ఇండ్లు వచ్చేలా చొరవతీసుకోవాలని తెలియజేశారు.అలాగే గ్రామాల్లో ఎలాంటి అసంఘటిత కార్యక్రమాలు జరగకుండా సామాజిక బాధ్యత కల్గిన నాయకులు,యువకులు చొరవ తీసుకోవాలని అన్నారు.గ్రామంలో యువకులు ఎక్కడ డ్రగ్స్ కానీ గంజాయి కానీ తీసుకోకుండా చూడాలని ఒకవేళ అనుమానం ఉంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచులు గుండెమోని లింగమయ్య, వేణుగోపాల్ రెడ్డి,మరియు నాయకులు గుద్దటి బాలరాజు,సామాజిక బాధ్యత కల్గిన నాయకులు,యువకులు చొరవ తీసుకోవాలని అన్నారు.గ్రామంలో యువకులు ఎక్కడ డ్రగ్స్ కానీ గంజాయి కానీ తీసుకోకుండా చూడాలని ఒకవేళ అనుమానం ఉంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచులు గుండెమోని లింగమయ్య, వేణుగోపాల్ రెడ్డి,మరియు నాయకులు గుద్దటి బాలరాజు జైపాల్ రెడ్డి,బాలయ్య, జహంగీర్,సమ్మద్ శంకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## చిన్నారి పై అత్యాచారయత్నం...

అక్షర విజేత శంషాబాద్



మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి బస్తీలో దారుణం చోటుచేసుకుంది. అన్యం పుణ్యం ఎరుగని నాలుగు సంవత్సరాల చిన్నారిపై ఓ కామాంధుడు అత్యాచారం చేసేందుకు ఒడి కట్టాడు... సభ్య సమాజం సిగ్గుపడే లాంటి ఈ దారుణమైన ఘటనకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మహబూబ్నగర్ ప్రాంతానికి చెందిన ఆంజనేయులు అనే యువకుడు కొంతకాలం క్రితం బ్రతుకు దరువు కోసం శంషాబాద్ వచ్చాడు. సిద్ధంతి బస్తీలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ సెక్యూరిటీ గార్డుగా ఉద్యోగం చేస్తున్నాడు. అయితే ఇతడు ఉంటున్న భవనంలోనే చిన్నారి తల్లిదండ్రులు అద్దెకు ఉంటున్నారు. చిన్నారి తల్లిదండ్రులు లేని సమయం చూసిన కామాంధుడు చిన్నారికి మాయమాటలు చెప్పి తాను ఉంటున్న గదిలోకి తీసుకెళ్లాడు. అన్యం పుణ్యం ఎరుగని చిన్నారి పై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో చిన్నారి అరుపులు కేకలు వేయడంతో భయపడి బయటకు పరుగులు తీశాడు నిందితుడు. చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూస్తేసరికి చిన్నారి ఎక్కి ఎక్కి ఏడుస్తూ ఏం జరిగిందో చెప్పడం కూడా రాక దిక్కులు చూస్తూ ఉండిపోయింది. గమనించిన స్థానికులు నిందితుడు ఆంజనేయులుకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు

## మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ...

అక్షర విజేత నేలకొండపల్లి



ముదిగొండ మండలం వెంకటాపురం వద్ద మాదాపురం కు చెందిన మాజీ ఎంపిటిసి దంపతులు ఇంటికి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయాలు... నేలకొండపల్లి పర్యటనకు వెళ్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాన్వాయ్ ఆపి క్షతగాత్రులను ప్రమర్శించి ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించాలని తెలిపి మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీనివాసరెడ్డి...లి

## అధ్వానంగా మారిన మంగంపేట రోడ్డ ఇబ్బంది పడుతున్న వాహనదారులు.



అక్షరా విజేత గద్వాల్ బ్యూరో
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మంగపేట గ్రామంలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా మారింది దీంతో ఆశ వర్కర్ ప్రెగ్నెన్సీ వాళ్లను గవర్నమెంట్ హాస్పటల్ కొరకై తీసుకు వెళ్లడానికి 102 అంబులెన్స్ ని పిలవగా రోడ్డు మధ్యలోనే ఇరుకపోవడం జరిగింది దీంతో ఆశ వర్కర్ దగ్గర ఉండి జెసిబి ని పిలిపించుకొని 102 అంబులెన్స్ ను బయటికి లాగడం జరిగింది కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూలై 24,2024

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సొంత నిదులతో ముట్పూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల అవరణలో వేసినా బోరు విజయవంతంగా మోటార్ దింపడం జరిగింది



అక్షర విజయ మహబూబ్నగర్ బీరు
మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిదులతో ముట్పూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల అవరణలో బోరు వేయడం జరుగుతుంది. ముట్పూర్ గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుల బదిలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాఠశాల విద్యార్థుల నీళ్ల ఇబ్బంది గురంచి అయన దృష్టికి రావడం వల్లన ముత్పూర్ ప్రజల ముందు పాఠశాల కి బోర్ వేయిస్తా అని మాట ఇచ్చారు. ఇచ్చినా మాట ప్రకారమే బోర్ వెయడం విజయవంతంగా జరిగి మోటార్ దింపడం జరిగింది కార్యక్రమంలో కొందుర్గ్ జడ్పీటీసీ తనయుఁడు రామకృష్ణ మండల యువ నాయకుడు రవిందర్ రెడ్డి ముట్పూర్ ఉప సర్పంచి యదయ్య గౌడ్ ముట్పూర్ గ్రామ యువనాయకులు వేణ ,సందీప్ శ్రీకంత్ రాజు,తంగెళ్లపల్లి ఉపసర్పంచి నర్సింలు గౌడ్ ఉత్తరాశి పల్లి ఉప సర్పంచి సాయిలు అలీం బాయ్ గారు ,శ్రీకంత్ అగిర్యాల సర్పంచి బిమసేన స్కూలు హెడ్ మాష్టర్ గాయిత్రి దేవి ఉపాధ్యాయులు ,గ్రామ పెద్దలు , యువకులు పాల్గొన్నారు

## ఆర్ఆర్ఆర్ కొరకు రైతుల భూమి సేకరిస్తే భూమికి భూమి ఇవ్వాలి

### 12 వ రోజుకి చేరిన భూములు కోల్పోతున్న గ్రామాల రైతుల రిలే నిరాహారదీక్షలు

### పాల్గొని మద్దతు తెలిపిన సామాజిక కార్యకర్త కె. పవన్ కుమార్




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ లొ గత 12 రోజుల నుండి నిరసనలు తెలుపుతున్న రైతులకు సమాజిక కార్యకర్త కె.పవన్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు నర్సాపూర్ లొ %===% కొరకు కొండ పోచమ్మ కాలువకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 12 రోజుల నుండి నిరసనలు తెలువుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. కొండపోచమ్మ సాగర్, %===% ల వల్ల నర్సాపూర్ మండలంలోని ప్రజలు అనేక ఎకరాలు భూములను కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం విడ్డురంగా ఉందని విమర్శించారు. రైతులను ఆదుకొని వెంట

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన - శ్రీనివాస్ గౌడ్...



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లోకరాజు మాతృమూర్తి తిప్పమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం గద్వాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, కృష్ణమూర్తి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు...వీరి వెంట సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,మధుసూదన్ రెడ్డి, ఈశ్వరన్న,లోకరాజు,బాలరాజు ,కృష్ణ, దాసు తదితరులు ఉన్నారు

# ప్రైవేట్ టీచర్స్ సభ్యత్వ నమోదు ప్రారంభం

## తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టీపీటీఫ్ )జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు.

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు టీచర్స్ లో ఐక్యత తీసుకురావాలనే ఉద్దేశంతోనే ప్రైవేట్ టీచర్సకు ఈ సంవత్సరం ప్రారంభం నుండే సభ్యత్వం ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోరం (టీపీటీఫ్ )
జిల్లా అధ్యక్షులు కొర కొప్పు రామారావు అన్నారు.ఈరోజు ఖమ్మం పట్టణంలో గుట్టల బజార్ లో ఉన్న శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులు కొరకొప్పు.రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ,ప్రైవేటు టీచర్స్ కు వ్యక్తిగత ప్రయోజనాలను అందించాలని, టీచర్స్ ఉండగా నిలబడాలనే ఉద్దేశంతోనే సభ్యత్వ నమోదు కార్యక్రమ%శీ% ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.
ప్రైవేట్ టీచర్స్ కు టీపీటీఫ్ అండగా ఉంటుందని, టీచర్స్ సభ్యత్వం తీసుకొని సంఘాన్ని కి తోడ్పడాలని అన్నారు.టీచర్స్ కు పీఫ్ ,ఇసి ఐ , సౌకర్యాలు యాజమాన్యాలు కల్పించాలని ప్రభుత్వ సెలవు దినాల్లో స్కూల్స్ నడపకూడదని, సెలవు దినాల్లో ప్రైవేట్ టీచర్స్ తప్పకుండా సెలవు ఇవ్వాలని యాజమాన్యాలను డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు సంతోష్, రమణ ,సరిత ,రమేష్ ,జబ్బార్ , వినోద్ బాబు , సుధాకర్, సుజాత చౌహన్, అగర్వాల్ ,తదితర మహిళ ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు.

## ఈ అసెంబ్లీ సమావేశాల్లో రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### భారతీయ న్యాయ సహిత 106 (1) చట్టం రద్దు చేయాలి

### ఆటో డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసులు దాడులు ఆపాలి

### ఏఐఆర్టి డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్





అక్షర విజేత, కరీంనగర్: మంగళవారం కోతిరాంపూర్ ముకుందలాల్ మిశ్రా భవన్ సిఐటియు ఆఫీసులో రవాణా రంగ కార్మికుల సమస్యలపై జిల్లా సదస్సును కరీంనగర్ పబ్లిక్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ ఆర్టి డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ.... భారతీయ న్యాయ సహిత చట్టం సెక్షన్ 106(1) రద్దు చేయాలని, రవాణా రంగ కార్మికులకు ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న రవాణా రంగ కార్మికులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు ఉచిత ప్రయాణం పేరుతో ఆటో టాటా ఏసీ కార్మికులు రోడ్డున పడ్డారని కరీంనగర్ జిల్లాలో ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ల పై ఆటోపై టాప్ నెంబర్లు లేవని చాలాన్ పేరుతో దాడులు జరుపుతున్నారని దాడులు ఆపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై 50 లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని వీరి యొక్క సంక్షేమాన్ని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితబస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం వల్ల రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 50 లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామాయ మార్గాలు చూపించాలని, ఓలా, ఉబర్, జస్ట్ డయల్, యాప్ లు రద్దు చేయాలని కోరారు.
ట్రాన్స్పోర్ట్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కమిషన్ లేకుండా ప్రభుత్వమే కేరళ తరహా రవాణా రంగం కార్మికులకు యాప్ తీసుకురావాలని డిజిల్, పెట్రోల్ ఇన్సూరెన్స్ ఫిట్నెస్ ధరలు తగ్గించాలని వేలాది రూపాయలు ఫైనాన్స్ లు తీసుకొని వివిధ రకాల వాహనాలు నడుపుతున్నారని వారు ఇప్పుడు రోడ్డు పాలయ్యారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఆటో డ్రైవర్లకు 12,000/- రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల సందర్భంగా మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా కార్మికుల పొట్ట గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికుల సంక్షేమం చట్టం చేయాలని ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎంకే ఆరిఫ్ మొయినుద్దీన్, ఆటో డ్రైవర్లు కనకయ్య, దెయ్యాల శ్రీను, టాక్సీ డ్రైవర్స్ ప్రభాకర్, వీరస్వామి, ముక్కెర శ్రీను, నాగరాజు, సంతోష్, రవి ,శ్రీకాంత్ సతీష్ కుమార్, అనంతోజు రమేష్ మల్లేశం, షాబుద్దీన్, అనిల్, దేవయ్య, సంపత్ కుమార్, భాస్కర్ రెడ్డి, శంకర్, శ్రీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై టీడీపీ నేతల భూతు పురాణం

### విలేకరులపై దౌర్జన్యం,ప్రతి గ టించడంతో తోక ముడిచి న టీడీపీ నేతలు

### తాము చెప్పిందే రాసుకోవా లని పత్రికలకు హుకుం





అక్షరవిజేత,కేవీబీపురం :
మండలంలోని కోటమంగాపు రం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెం ట్ పై వచ్చిన ఆరోపణలపై వి చారణకు వచ్చిన ఉపాధి హా మీ అడిషనల్ పీడీ ప్రేమ్ సో మవారం కోటమంగాపురానికి చేరుకున్నారు.ఆయన వెంట కేవీబీపురం ఏపీఓ కుమార స్వామి మరియూ ఆయన సి బ్బంది హాజరయ్యారు.ఈ సం దర్భంలో పంచాయతీకి చెంది న నాగరాజు నాయుడు అనే టీడీపీ నేత ఏపీఓ కుమార స్వామిపై భూతు పురాణాల తోవిరుచుకుపడ్డాడు.ఇదంతా ఏపీడి కళ్ళముందే జరుగుతు న్న ఏపీడి కనీసం టీడీపీ నా యకులను అడ్డుకునే ప్రయ త్నం చేయలేదు.ధీంతో ఏపీఓ కుమార స్వామి ఒకింత ఆవేద నకు లోనైయ్యారు.వివరాల్లోకి వెళితే టీడీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిన్న తరహా ఉద్యో గులపై వారి అధికార బలాన్ని చూపించి విధుల నుండి తప్పి స్తున్నారు.ఇదే క్రమంలో కేవీబీ పురం మండలంలొ ఉన్న కొం దరు ఫీల్డ్ అసిస్టెంట్లను తొల గించాలని,సంభందిత శాఖకు టీడీపీ నేతలు మొరపెట్టుకు న్నారు.ఇందుకు గాను పలు వురు ఫీల్డ్ అసిస్టెంట్లపై టీడీపీ కార్యకర్తలే ఫిర్యాధులు చేసి విచారణ చేయిస్తున్నారు.టీ డీపీ నేతల ఆదేశాలను మీర లేక అధికారులు కూడా విచా రణ ముమ్మరం చేసారు. ఈ క్ర మంలో కోటమంగాపురం ఫీల్డ్ అసిస్టెంట్ పై అదే గ్రామానికి చెందిన వారు ఊర్లో లేని వారి కి సైతం హాజరు వేసి బిల్లులు చెల్లించారాని ఆరోపించారు. విచారించిన ఏపీడీ ప్రేమ్ ఫి ర్యాదులు, ఫీల్డ్ అసిస్టెంట్ ల నుండి నివేదికలను స్వీకరిం చారు జిల్లా అధికారుల ఆదే శాల ప్రకారం నిర్ణయం తీసు కుంటామని పేర్కొన్నారు.

**పత్రికా ప్రతినిధులపై టీడీపీ నేతల దౌర్జన్యం**

విచారణ సమయంలో అక్క డున్నరాయలసీమ,సూర్య,వి జేత పత్రికల విలేకరులు ఏపీ డీ ప్రేమ్ నువివరణకోరుతున్న సమయంలో అక్కడున్న టీడీ పీ నేతలు విలేకరులపై చిందు లు తొక్కారు.తాము చెప్పిందే రాసుకోవాలాని హుకుం జారీ చేసారు. ఏపీఓ కుమార స్వా మి మీద టీడీపీ నేత తప్పుడు పదజాలంతో విరుచుకు పడు తున్న సందర్భాన్ని ఫోన్లొ చిత్రీ కరిస్తున్న సూర్య విలేకరిపై దౌ ర్జన్యం చేసే ప్రయత్నం చేసా రు.అందుకు బదులుగా సూ ర్య విలేకరి ప్రతిగటించడంతో టీడీపీ నేతలు తోకలు ముడి చారు.ఈ సందర్భంలో విలేక రులకు టీడీపీ నేతలకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.

**తమ్ముళ్ళ వాదన**

ఫీల్డ్ అసిస్టెంట్ నీల మేఘం త ప్పులు చేసి ఉంటేఅధికారులు చర్యలు తీసుకుంటారు.మళ్ళీ ఆ తప్పులు పునరావృతం అ యితే అప్పుడు చూద్దాం సర్దు కుందామని అక్కడున్న ఒక టీడీపీ నాయకుడు అనడంతో మరి కొందరు రెచ్చిపోయారు. అయనపై మాటల దాడికి ది గారు.ఎంత ఎంత సర్ది చెప్పి నా వినకపోగా మా ప్రభుత్వం లో మేము చెప్పిందే జరగాలి లేకుంటే ఒప్పుకునేదే లేదు అ ని మండిపడ్డారు.ఈ సందర్భం లో గతంలొ బ్యాంక్ నివేదికల ను బయటకు తీస్తే అక్కడ మ నమే ఉంటామని వారు వారుచర్చించుకోవడం చర్చ నీయం సంగా మారింది.ఏది ఏమైనా రాజకీయ కక్షలతో తమ కు టుంబాలను రోడ్డున పడకుం డా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులలను కోరుతున్నా రు.


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# సిరికొండలో కలెక్టర్ విస్తృత తనిఖీలు

## . . . పాఠశాలలు, పీ.హెచ్.సీ పనితీరు పరిశీలన





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సిరికొండ మండలంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పర్యటించి విస్తృత తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రజా పాలన సేవా కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాల తదితర వాటిని ఆకస్మికంగా సందర్శించి వాటి పనితీరును నిశితంగా పరిశీలన జరిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆశ్రమ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలను, వాల్గోట్ కలాన్ గ్రామంలోని జెడ్పి హైస్కూల్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తాగు నీటి వసతి, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, వరండా తదితర వాటిని పరిశీలించిన కలెక్టర్, పనులు పూర్తయిన వాటికి తక్షణమే ఎం.బీ రికార్డు చేయాలని అధికారులను ఆదేశించారు. తుది దశలో ఉన్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఉపాధ్యాయుల హాజరు గురించి వాకబు చేశారు. తరగతి గదులను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న బోధనా తీరును పరిశీలించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న విద్యా బోధనతో పాఠాలు సులభతరంగా ఆకళింపు చేసుకోగల్గుతున్నామని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా గణితం, సామాన్య శాస్త్రం పాఠ్యంశాలు సులభంగా అర్ధమయ్యేందుకు డిజిటల్ క్లాస్ రూమ్ ఉపకరిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలువురు విద్యార్థుల నోట్ బుక్స్ చెక్ చేసి, వారికి అందిస్తున్న బోధన తీరును గమనించారు. వార్షిక పరీక్షల్లో అందరూ 10 జీపీఏ సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు అందించడం జరుగుతోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చక్కగా చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థుల్లో స్పూర్తి నింపారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. గణితం సబ్జెక్టు పట్ల అనవసర భయాన్ని వీడాలని, నిజానికి ఇతర సబ్జెక్టుల కంటే గణితమే సులభమని హితబోధ చేశారు. గణితంలో పట్టు సాధిస్తే, టెన్త్ తరువాత ఇంటర్, డిగ్రీ వంటి వాటిలోనూ రాణించేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కాగా, సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్-పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. మధుమేహం, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సగటున ఎంతమంది రోగులు వస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యుల కొరత ఉన్న చోట కాంట్రాక్టు పద్ధతిన డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, వసతి గృహాలను కనీసం వారానికి ఒకసారైనా వైద్యులు సందర్శించి విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి సైతం ఆరోగ్య పరీక్షలు జరపాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు సమకూర్చిన సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, మండల ప్రత్యేక అధికారి నాగురావ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం, పంచాయతీరాజ్ ఈ ఈ శంకర్ నాయక్, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, తాసిల్దార్ రవీందర్రావు తదితరులు ఉన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలతోనే రైతులకు ప్రయోజనాలు

**రైతుల ఐక్యతతోనే అధిక లాభాలు**

**ఎఫ్ పివోలకు నాబార్డు సహకారం ఎల్లప్పుడు ఉంటుంది**

**నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్**

**మార్కెటింగ్ పై దృషి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు**

**మరిపెడ ఏవో వీరాసింగ్**

**లచ్చతండాలో శ్రేయోభిలాషి రైతు ఉత్పత్తిదారుల విత్తన, మందుల దుకాణం ప్రారంభం**





అక్షర విజేత మరిపెడ:-

రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో రైతులకు లాభం చేకూరుతుందని నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్ అన్నారుమహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్చాతండా గ్రామంలో నాబార్డు సహకారంతో స్పందన సొసైటీ ద్వారా శ్రేయోభిలాషి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఎఫ్ పివో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాన్ని మరిపెడ మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్, స్పందన సొసైటీ వ్యవస్థాపకులు సోమయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. సంఘాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభించే అవకాశం ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటలను సంఘాల ద్వారా మార్కెటింగ్ చేసుకుంటే అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతులందరూ ఐక్యమత్యంగా ఉంటేనే అధిక లాభాలు గడించే అవకాశం ఉంటుండన్నారు. రైతులు ఐక్యమత్యంతో ముందుకు కొనసాగడం ద్వారా ఎటువంటి నష్టాలు ఉండవని లాభాలను అధికంగా చవిచూడవచ్చనని తెలిపారు. రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టి మార్కెటింగ్ పైన దృష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. రైతులు కేవలం ఉత్పత్తి మీదనే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులు వాటి మార్కెటింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. రైతులు సంఘంగా ఏర్పడి ఎఫ్ పివో తయారు కావడం అభినందనీయమన్నారు. మారుమూల తండాలో రైతులు సంఘటితం కావడం, రైతులకు కావలసిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ఒకేచోట కొనుగోలు చేసుకోవడం, మంచి పంటలు పండించుకోవడం, మంచి గిట్టుబాటు ఎఫ్ పివో ద్వారా అమ్ముకోవడం జరుగుందన్నారు. నాబార్డు ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అందుతున్న పథకాలను రైతులకు వివరించారు. లాభాలను అధికంగా చవిచూడవచ్చనని తెలిపారు. రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టి మార్కెటింగ్ పైన దృష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. రైతులు కేవలం ఉత్పత్తి మీదనే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులు వాటి మార్కెటింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. రైతులు సంఘంగా ఏర్పడి ఎఫ్ పివో తయారు కావడం అభినందనీయమన్నారు. మారుమూల తండాలో రైతులు సంఘటితం కావడం, రైతులకు కావలసిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ఒకేచోట కొనుగోలు చేసుకోవడం, మంచి పంటలు పండించుకోవడం, మంచి గిట్టుబాటు ఎఫ్ పివో ద్వారా అమ్ముకోవడం జరుగుందన్నారు. నాబార్డు ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అందుతున్న పథకాలను రైతులకు వివరించారు. గ్రామ ఎఫ్ పివోలకు నాబార్డు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర ప్రత్యేక బృందం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధి నిర్మూలన పై కేంద్ర ప్రత్యేక బృందం సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి వచ్చిన కేంద్ర బృందం ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్ మాట్లాడుతూ గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ" పై కేంద్ర బృందంతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ గాలి ద్వారా సంక్రమించే వ్యాధులలో ప్రధానంగా క్షయ(టి.బి) ముఖ్యమైనదని, ఇది దగ్గు, జలుబు ద్వారా మాత్రమే కాకుండా అంతర్గత అవయవాల తీవ్రతను బట్టి రావచ్చునని తెలిపారు. రాత్రిపూట చెమటలు, జ్వరం, దీర్ఘకాలిక దగ్గు, ఆకలి మందగించడం, నిద్రలేమి, బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలను కలిగి ఉన్నప్పుడు కూడా క్షయవ్యాధి రావచ్చునని, అలాంటి సందర్భంలో పరీక్షలు చేయించుకొని నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. క్షయ వ్యాధి ఉన్నవారిలో డ్రగ్ రెసిస్టెన్సీ కారణంగా మళ్లీ పునరావృతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా వీటన్నింటికీ ఆసుపత్రిలో చికిత్స ఉంటుందని ప్రజలు సరైన అవగాహనతో చికిత్సను చేయించుకోగలరని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చిన డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 185 క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రాలలో నిజామాబాద్ ఒకటని, అందుకే ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. నిజామాబాద్ జి జి హెచ్ లో క్షయ వ్యాధి నిర్మూలన పై తగిన చర్యల పైన సమీక్ష నిర్వహించామని తెలిపారు. డాక్టర్ ప్రతిమ రాజ్ అన్ని రకాల నియంత్రణ చర్యలను పాటిస్తున్నట్లు , ముఖ్యంగా సిబ్బందికి వ్యాక్సినేషన్ ఏర్పాటు చేయడం, ప్రతి వారం హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ ద్వారా సమీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిజిహెచ్ కి విచ్చేస్తున్న రోగులకు క్షయ(టి.బి) పై అవగాహన కల్పించే విధంగా సూచనలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ భరత్ కుమార్, ప్రమోద్ రెడ్డి,జిజిహెచ్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## వాల్మీకి గుడి నిర్మాణానికి విరాళం అందజేసినలిజిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



అక్షర విజేత గద్వాల్ బ్యూరో

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ మండలం ముల్కలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వాల్మీకి గుడి నిర్మాణానికి బాసు హనుమంతు నాయుడు కమిటీ సభ్యులకు నగదను విరాళం అందజేశారు..ఈ కార్యక్రమంలో వాల్మీకి కమిటి సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మేయర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నగరంలోని 19వ డివిజన్ కంఠేశ్వర్ రోకడ హనుమాన్ అలయం వద్ద సీసీ డ్రైనేజీ పనులను నగర మేయర్ దండు నీతూకిరణ్ ప్రారంభించారు. మంగళవారం డివిజన్ లో 3లక్షల నిధులతో నిర్మించే సీసీ డ్రైనేజీ పనులను మేయర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో స్థానిక కర్పోరేటర్ మీసాల సవిత శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, కాలని ప్రజలు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం జూలై 24,2024
హైదరాబాద్




## నూతన చట్టాలలో మహిళల రక్షణకు అవగాహన కార్యక్రమం




అక్షర విజేత సిద్దిపేట
జిల్లా పరిషత్ హై స్కూల్ గుర్రాలగొంది విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ,సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శోభారాణి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరశైవ ఆగమ గ్రధాల పంపిణీ





అక్షర విజేత, కొమురవెల్లి:
కరీంనగర్ వాస్తవ్యులు పత్తి చంద్రశేఖర్ మౌనిక దంపతుల పుత్రుడు సిద్ధాంత జస్విత్ జన్మదినం సందర్భంగా మంగళవారం రోజున శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుని తదనంతరం వీరశైవ ఆగమ పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు వీరశైవ ఆగమ గ్రంథాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి బాలజిషర్మ, ప్రధానార్చకులు మల్లికార్జున్, ఎఇఒ బుద్ధి శ్రీనివాస్ అర్చకులు పాల్గొన్నారు.

## 25న ఉద్యోగ మేళ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 25న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు మెడ్ ప్లస్ కంపెనీ వారు ఫార్మసిస్ట్ , జూ. అసిస్టెట్ , ఆడిట్ అసిస్టెంట్ ఉద్యోగాల నియామకాలు చేపడుతారన్నారు. పదవతరగతి, ఇంటర్మీడియేట్ , డీగ్రీ , పీసీఐ పాసైనా వారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం శివాజీ నగర్ లో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9581768413, 9948748428, 6305743423, 9959456793 ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. అభ్యర్థులు తమ బయో డేటా, ఆధార్ కార్డు, ఎస్సెస్సీ మెమో, ఫోటో తీసుకురావాలన్నారు.

## తొగుట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవికాంత్ రావు




అక్షర విజేత సిద్దిపేట
తొగుట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా మంగళవారం రోజు పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవి కాంత్ రావు, మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.,ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలుపడం జరిగింది.

## కొమరవెల్లి మల్లన్న సన్నిధిలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



అక్షర విజేత, కొమురవెల్లి:
కొమురవెల్లి మండలం కేంద్రంలో స్థానక భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం రోజున కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమురవెల్లి మండల్ అధ్యక్షతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రేత్యేక పూజలు నిర్వహించి, కేక్ కటింగ్ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

## రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మహ్మద్ అసిఫ్




అక్షర విజేత సిద్దిపేట
రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా మంగళవారం రోజు పదవీ బాధ్యతలు చేపట్టిన మహ్మద్ అసిఫ్, మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.,ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పోచంపల్లి గ్రామంలో పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. పోచంపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వర్ గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన లింగారెడ్డి కాలుకు ఇన్ఫెక్షన్ కావడంతో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్నలింగారెడ్డి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి, ఆయన ఆరోగ్య విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన మరోలింగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. వారి కుటుంబాన్ని సందర్శించి ఆరోగ్య పరిస్థితులను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆరోగ్య పరిస్థితుల పైఅడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం



అక్షర విజేత ధరూర్
గ్రామాల వైపు కన్నెత్తి చూడండి ప్రత్యేక అధికారులు గ్రామానికి పంచాయతీ కార్యదర్శులు వస్తే వచ్చినట్టు లేకపోతే లేదు దరూర్ మండలం నెట్టెంపాడు గ్రామం జోగులాంబ గద్వాల జిల్లా ఏ ఇంట్లో చూసినా ఎవరో ఒకరు జ్వరంతో మంచం పట్టారు గ్రామాల్లో దోమలు స్వైర్య విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం పడకేసింది. దీంతో గ్రామంలో దోమలు స్వైర విహారం చేసి ప్రజలను కాటు వేస్తుండడంతో గ్రామాల్లోని ప్రజలు తీవ్ర జ్వరాలతో డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నారు. ప్రైవేటు దావఖానాలుకు పోయి లక్షల్లో ఖర్చులు పెడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామ పంచాయతీ పాలకవర్గ మాత్రం గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టడం లేదు. సైడ్ డ్రైన్లు పూడిక తీయకపోవడంతో మిషన్ భగీరథ మంచి నీరు కూడ దుర్వసన రావడం జరుగుతుంది కోట్ల కాలనీ లో ప్రతిరోజు ఇదే ఇలానే వస్తున్నాయి మురుగు నీరు అవి పోయిన తర్వాత వచ్చిన నీళ్లు త్రాగడం వలన విషజ్వరాలు వస్తున్నాయి మురికి వాసన కంపు కొడుతుంది. దీంతో దోమలు పుట్టగొడుగుల పుట్టుక వస్తున్నాయి దయచేసి ఇట్టి విషయం పైన అధికారులు దృష్టి పెట్టగలరని కోరుతున్నాము చేసేది లేక గ్రామ ప్రజలు సొంత ఖర్చులతో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి ఎవరి వాళ్లే చల్లుకుంటున్నరు. జిల్లాలో చాలా పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు మంచాలు పట్టి జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు పాలకవర్గం అటు మండల అభివృద్ధి అధికారులు గ్రామాన్ని సందర్శించకపోవడంతో పాటు ఇటు వైద్య బృందం కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తామే సొంత ఖర్చుతో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి చల్లుకుంటున్నమని వారు ఆవేదనతో తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశు ద్ధ్య పనులు జరిగేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## రైతు రుణమాఫీ దేశానికే అదర్శం

### కురుమ సంఘం మండల అధ్యక్షుడు శేవల్ల రాజయ్య



అక్షర విజేత కొమురవెల్లి:
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కురుమ సంఘం మండల అధ్యక్షుడు శేవల్ల రాజయ్య మార్కెట్ కమిటీ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఆదేశాల మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం శ్రీకారం చుట్టి రైతు బాంధవుడిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత లక్షలోపు రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. రైతు శ్రేయస్సుయే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం శ్రీకారం చుట్టి రైతు బాంధవుడిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత లక్షలోపు రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. రైతు శ్రేయస్సుయే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి లకు రైతుల పక్షాన రాజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం జూలై 24,2024
హైదరాబాద్

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

### . . . కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణపై కేంద్రానికి వున్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం చూయించిందన్నారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. ధర్మపురి అరవింద్ ఐదు సంవత్సరాలు ఎంపీ గా వుంది ఇప్పుడు మళ్ళీ ఎంపీ అయిన కూడా తన ప్రవర్తనలో ఆలోచనలో మార్పు రాలేదని అన్నారు. తెలంగాణ నుండి బిజెపి కి నలుగురు వున్న ఎంపీలు రెట్టింతలు అయి ఎనిమిది మంది అయిన కూడా రాష్ట్రానికి నిధులు రాకుండా రాష్ట్రాన్ని ఎనిమిది ఇంతలు మోసం చేశారు.ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి వున్న చిన్న చూపుకు నిదర్శమన్నారు.

## ఊర పండుగకు బండారు వితరణ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ఈ నెల 28 ఆదివారం ఊర పండుగ పురస్కరించుని నగరంలోని పలు కూడళ్ళలో బండారు వితరణ కార్యక్రమం చేపట్టారు. నిజామాబాద్ సర్వసమాజ్ కమిటీ నిర్ణయం మేరకు మంగళవారం శ్రీ విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం గాజులపేట్ వారి అధ్యర్వంలో బండారు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనాదిగా పెద్దల నుండి సంప్రదాయంగా వస్తున్నా ఆచారంలో భాగంగా పిల్లలు, పెద్దలు ఆరోగ్యంగా వుండాలని, పాడి పంటలు, పశు సంపద దిన దినా అభివృద్ధి చెందాలని, ఏ దృష్ట శక్తులు ప్రజలపై పడవద్దనీ ఆ మహా తల్లులను పసుపు కుక్కుమాలు చల్లీ కొబ్బరి కాయలు కొట్టి, కల్లు సాక పోసి, దున్నపోతు ను ఉరి మీద వదిలి పెట్టడం జరిగిందన్నారు. మహా తల్లుల ఆశీర్వాదం కోరుకోవడం జరిగింది, ప్రజలందరూ సిరి సంపదలతో విలసిల్లలనీ ప్రతీ సంవత్సరం లాగానే ఈ కార్యక్రమంను నిర్వహించడం జరిగిందనీ సర్వసమాజ్ కమిటీ కో. కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ తెలపడం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సుంకటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు పట్లే వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి పాలంచ గంగాధర్, సంయుక్త కార్యదర్శి కోరడి గోపి, కోశాధికారి భైర గంగ శైలేందర్ ,పెద్దకాపులు కోరడి పెద్ద నర్సయ్య, కోటకింది నర్సయ్య, కోర్వ భూపాల్, భైర గంగ ప్రసాద్, మల్కాయ్ లక్ష్మినారాయణ , కొత్మీర్ సతీష్, జానకంపేట్ అశోక్, రామాడ్గు బాలకిషన్, మల్కాయి సుదర్శన్, గంట పెద్ద నర్సయ్య, సుంకటి భూమన్న, మల్కాయ్ భోజన్న, కొరడి నడ్పి నర్సయ్య, ఆదే నర్సయ్య, నరాల చక్రధర్, బెల్లల్ నాగ భూషణ్, కొట్టె సాయిబాబా, సుంకటి రమేష్, మల్కాయి మహేందర్, భైర ప్రసాద్, అన్నారం జితేందర్ తదితరులు పాల్గొన్నారు..

## మార్కెటింగ్ పై దృష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు:

ఏవో వీరాసింగ్

మార్కెట్ ను బట్టి పంటలను సాగు చేయడం ద్వారా ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయించుకునే అవకాశం ఉంటుందని, నాణ్యమైన వస్తువులకు రేటు ఎప్పుడు ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ అన్నారు. రైతులు రెగ్యూలర్ గా వేసే పంటలు కాకుండా పండ్లు, కూరగాయాలు, తదితర పంటలు పండించి మార్కెటింగ్ పై దృష్టి సారిస్తే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందని సూచించారు. పంటల ఉత్పత్తుల విక్రయాలతో పాటు వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేసే పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నా భవిష్యత్తులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కీలకం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి జిల్లా మాజీ కోర్డినేటర్ మేకల కృష్ణయ్య, శ్రేయోభిలాషి ఎఫ్పివో ఈసీవో గుగులోతు నరేందర్, పాలకవర్గం సభ్యులు లక్ష్మణ్, పాప్ లాల్, రెడ్డి, తిరుపతి, దేవిదాస్, రామలక్ష్మి, రాము కుమార్, కీమా, జామ, రమేష్, బాలాజీ, బాలు, వివిధ ఎఫ్ పివోల సీఈవోలు, ఏడెల్లి పరశురాములు, వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేసే పథకాల ద్వారా లబ్ధి పొందాలన్నా భవిష్యత్తులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కీలకం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి జిల్లా మాజీ కోర్డినేటర్ మేకల కృష్ణయ్య, శ్రేయోభిలాషి ఎఫ్పివో ఈసీవో గుగులోతు నరేందర్, పాలకవర్గం సభ్యులు లక్ష్మణ్, పాప్ లాల్, రెడ్డి, తిరుపతి, దేవిదాస్, రామలక్ష్మి, రాము కుమార్, కీమా, జామ, రమేష్, బాలాజీ, బాలు, వివిధ ఎఫ్ పివోల సీఈవోలు, ఏడెల్లి పరశురాములు, బుచ్చిమల్లు, లింగయ్య, పర్షయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ వచ్చిన రైతుల నుండి ఫిక్స్ డిపాజిట్లు చేయుటం సరికాదు

### మాఫీ అయిన రైతులకు మొత్తం డబ్బులు ఇవ్వాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి: రుణమాఫీ జరిగిన రైతుల నుండి బ్యాంక్ అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించడం సరికాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ ముందు రుణమాఫీ జరిగిన రైతుల నుండి బ్యాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించడాన్ని నిరసిస్తూ రైతులతో కలిసి ధర్నా నిర్వహించి బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ జరిగిన రైతులు బ్యాంకు లో డబ్బులు తీసుకోవడానికి వస్తే వాళ్లను బలవంత పెడుతూ బ్యాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించుకుంటున్నారని తెలిపారు. అప్పు మాఫీ కావడంతో పెట్టుబడుల కోసం డబ్బులు తీసుకువెళ్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని బ్యాంక్ హెచ్చరించారు. ఎలాంటి షరతులు లేకుండా మాఫీ జరిగిన రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, నాయకులు బక్కెల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం, ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, ఆరుట్ల రవి, తాడూరు మహేందర్, కానుగుల రాజు, రాజేశం, నరెడ్ల నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు తాడిపత్రాలు అందజేసిన ఎన్.ఎస్. యు. ఐ. నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని దేవన్ పల్లి గ్రామానికి అది సమీపంలో గల తాళ్లకుంటలో గుడిసెలలో నివసిస్తున్న కుటుంబాల సభ్యులు వర్షాకాలంలో నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న జిల్లా ఎన్. ఎస్. యు. ఐ. జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రహ్మాన్ , బాల్కొండ నియోజకవర్గం ఎన్.ఎస్.యు. ఐ. జనరల్ కార్యదర్శి మొండి దినేష్ తమ సొంత ఖర్చులతో తాటి పత్రాలను పంపిణీ చేశారు. తాళ్లకుంటలో వర్షాకాలంలో గుడిసెలలో నివసిస్తు నాన్న ఇబ్బందులకు గురవుతున్న కుటుంబాల సభ్యులను గుర్తించి తాటి పత్రాలను అందజేయడం జరిగిందని ఎన్ ఎస్ యు ఐ నాయకులు తెలిపారు. తాటి పత్రాలు అందజేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులకు తాళ్లకుంట గుడిసెలలో నివాసముంటున్న నిరుపేద కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్. ఎస్. యు. ఐ. నాయకులు మాట్లాడుతూ వర్షాకాలంలో గుడిసెలలో గాని, రోడ్లపై గాని నిరుపేదలను గుర్తించి వారికి తగిన సహాయం యువజన సంఘాలు చేసేందుకు ముందుకు రావాలని ఎన్ ఎస్ యు ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ యువ నాయకులు కార్తీక్, రేశ్వంత్, రిషి, రహీల్, అరవింద్, హర్షిత్, పలువురు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రైతు భీమా నమోదు చేసుకోవాలి



అక్షరవిజేత కోదాడ

కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారు రైతు భీమా కి జూన్ 28 వరకు చేసుకోవాలనీ కోదాడ మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీఅన్నారు.మంగళవారం కోదాడ మండలం కాపుగల్లు రైతు వేదికలో రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. మండలం లో కి నాలుగు రైతు వేదిక లలో ఏఈఓ లు దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు,పట్టాదారుపాసుపుస్తకం,నామినీ ఆధార్ కార్డు లు జత పరచాలన్నారు. రైతు భీమా లో తప్పుల సవరణకు ఈ నెల 30 చివరి తేదీ అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, రైతులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధించేలా ప్రతి బిజెపి కార్యకర్త సైనికులు కృషి చేయాలి...



అక్షర విజేత, మోర్తాడ్ : జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షులు పుప్పల నరేష్ అధ్యక్షతన బిజెపి పార్టీ మండల సమావేశం నిర్వహించారు. బిజెపి పార్టీ మండల సమావేశంలో మండల అధ్యక్షులు పుప్పల నరేష్ మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాలలో బిజెపి పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా సైనికుల ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు సూచించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, విడతల వారీగా రుణమాఫీ చేయడం, అంతేకాకుండా రుణాలలో పలు నిబంధనలు విధించడం పట్ల, అంతేకాకుండా రైతు భరోసా పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయకపోవడం పట్ల రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలను సైతం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం పట్ల అటు రైతులు ఇటు మహిళలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు సరిగా చేయకుండా, తూ తూమంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రైతులు,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గమనిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను, రైతులను నట్టేట ముంచుతుందని, ఇచ్చిన హామీలపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తూ అమలు అయ్యేలా చూడాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులకు, ప్రజలకు, మహిళలకు వివరిస్తూ, ప్రభుత్వ హామీల పట్ల ఎండగట్టి, వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిచేలా ప్రతి ఒక్కరు చేయాలని మండల బిజెపి అధ్యక్షులు నరేష్ కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు భోగ దేవేందర్, లింగాల రామ గౌడ్, వాల్గోట్ శేఖర్, మాజీ ఎంపీటీసీ యామ్మాజీ మురళి గౌడ్, ఒల్లాడపు మోహన్, రాడా మోహన్, పలువురు పాల్గొన్నారు.

## : ఏకగ్రీవంగా కొమురవెల్లి మండల టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

### పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలి - టీఎస్ యుటిఎఫ్




అక్షర విజేత, కొమురవెల్లి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) కొమురవెల్లి మండల నూతన కమిటీని ఈరోజు సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీగా ఎదురు నిర్వహిస్తున్న నగవత్ బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శిగా కొమరవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న గ్యార ప్రవీణ్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఈరోజు గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ మహాసభ చింతల కనకయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మరియు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి కోడిపల్లి ప్రశాంత్ కుమారులు హాజరయ్యారు. 12 మందితో కూడిన టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. అనంతరం మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో పాటు ఉద్యోగుల వేతనాల్లో పెంపు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2023 జూలై 1 నుంచి అమలు చేయాల్సిన పి ఆర్ సి ని కూడా వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జి ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రచురణాల కమిటీ కన్వీనర్ ఈ తిరుపతి, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కో కన్వీనర్ ఎం శివుడు, జిల్లా కమిటీ సభ్యులు చింతల కనకయ్య, కృష్ణంరాజు, ఎన్ బిక్షపతి, రమేష్, అర్పిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

విజేత
బుధవారం జూలై 24,2024
హైదరాబాద్
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION


## హాఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్ టీ షర్టును ఆవిష్కరణ



అక్షర విజేత సిద్దిపేట
గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడే పర్యవసానాలు గురించి  సెకండ్ ఎడిషన్ ఆఫ్  మారథాన్ లో పాల్గొనే వారికి అవగాహన కల్పించాలి.

**గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి.**

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటలో భాగంగా హాఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్ పోటీలు సిద్దిపేట రన్నర్ అసోసియేషన్ సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని. ఇప్పటికే సిద్దిపేట మరియు వివిధ జిల్లాల యువతి యువకులు ఉద్యోగ ఉపాధ్యాయులు మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. సిద్దిపేట జిల్లాలో చుట్టుపక్కల జిల్లాల మరియు రాష్ట్రంలో ఆసక్తి గల యువతీ యువకులు మరియు ఉత్సాహవంతులు హాఫ్ మారథాన్ రన్నింగ్ పోటీలో పాల్గొనడం జరుగుతుందన్నారు రిజిస్ట్రేషన్ చేసుకుని రన్నింగ్ పాల్గొనే వారందరికీ టీ షర్ట్స్, మరియు మెడల్స్, ఇవ్వడం జరుగుతుంది. హాఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్ రన్ ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యంత అద్భుతంగా పెద్ద పండుగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుంది.  ప్రజలు, ప్రజాప్రతినిధులు యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని  సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల బాపురెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజు, కృష్ణారెడ్డి, విజయ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్ :



అక్షర విజేత పిట్లం
కేంద్రం తెలంగాణకు బడ్జెట్లో నిరాశపరిచింది రైతును రాజునుచేయాలని సంకల్పంతో భారతదేశంలోఏ రాష్ట్రంలో లేని విధంగా లోటు బడ్జెట్ ఉన్న కూడా తెలంగాణ రాష్ట్రం రైతు రుణమాఫీ చేసి రైతన్నకు చేయూతనిస్తుంటే నేడు కేంద్రం ప్రకటించిన వార్షిక బడ్జెట్లో తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల పట్ల కేంద్ర వైఖరి మరో మారు బట్టబయలైంది  8 మంది బిజెపి ఎంపీలను గెలిపించి ఢిల్లీకి పంపితే కాళీ సూట్ కేస్ ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది పక్కన ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కొన్ని వేల కోట్ల నిధుల వరద ఇవ్వడం మన రాష్ట్రానికి మొండి చేయి చూపించింది గత 10 సంవత్సరాలుగా కేంద్ర బడ్జెట్ విషయంలో తెలంగాణను చిన్నచూపు చూస్తుంది10 ఏండ్లు అయిన పైసా తీసుకురాని 8 మంది బిజెపి ఎంపీలు ఆత్మ విమర్శన చేసుకోవాలి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ,కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వుసే లేదు హైదరాబాద్ -బెంగళూరు తో కారిడార్ తోపాటు హైదరాబాద్- నాగపూర్ కూడా ప్రకటించేది ఉండే ప్రకటించి ఉంటే ఉత్తర తెలంగాణ బాగుపడుతుండే బిజెపిఎంపీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కాదు ముందుకేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినిధులుతీసకొని తర్వాత రాష్ట్రంలో అడుగు పెట్టాలి జై కాంగ్రెస్ జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు.

## వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి! మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

అక్షర విజేత, శివంపేట.
వర్షాల నేపథ్యంలో శివంపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. అనంతరం పబ్బ మహేష్ గుప్త శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వర్షం పడేటప్పుడు చెరువులు వాగులు వద్దకు మత్స్యకారులు ప్రజలు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదన్నారు. రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లలు మహిళలు వృద్ధులు తోడు లేకుండా బయటకు వెళ్లవద్దని అదేవిధంగా వైరల్ ఫీవర్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో వేడి నీటిని త్రాగాలని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమలు ఈగలు చేరకుండా ఉండేందుకు డ్రైనేజ్ వాటర్ నిల్వ ఉంచకుండా చూసుకోవాలని అన్నారు. వానలో తడిసి జలుబు గొంతు నొప్పి వస్తే వెంటనే డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలని శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త విజ్ఞప్తి చేశారు.

## డోర్నకల్ నియోజకవర్గంలో ఆకస్మిక పర్యటన
### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



అక్షర విజేత: డోర్నకల్, మహబూబాబాద్ ప్రతినిధి: మంగళవారం డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాల, అంగన్వాడి సెంటర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వర్షాకాలం సీజన్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పిహెచ్ సి పరిధిలోని (13) సబ్ సెంటర్స్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారు లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విష జ్వరాలు ప్రబలకుండా, సానిటేషన్, వైద్య సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు ఏమైనా విష జ్వరాలు వచ్చాయా అనే విషయమై సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని,గ్రామాల వారి గా వైద్య సేవలు అందించే నివేదికను ప్రతిరోజు సమర్పించాలన్నారు.కస్తూరిబా పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని పాఠశాలలో ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు, విద్యుత్తును ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిని గమనిస్తూ తన ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.రాజు తండాలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ను సందర్శించారు, దరఖాస్తులను వెంటనే నమోదు చేయాలన్నారు.అనంతరం స్థానిక తహసిల్దార్ , ఎంపీడీవో, వైద్యాధికారు, పంచాయతీరాజ్, సంబంధిత అధికారులతో వర్షాకాలం (యాక్షన్ ప్లాన్) అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య సిబ్బంది ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రతి మంగళవారం శు క్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రణాళిక ప్రకారం సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో  పనిచేయాలని ఆదేశించారు.అనంతరం చింతల్ తండాను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ సానిటేషన్ వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారినీ డాక్టర్ సాద్విజ, ఎంపీఓ మీర్జా, సిహెచ్ఓ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ మండల పాస్టర్స్ కమిటీలు ఎన్నిక



అక్షరవిజేత కోదాడ
కోదాడ టౌన్, మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీల ఎన్నికను కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జె సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ కె. జోసఫ్, కోర్ కమిటీ ఛైర్మన్ రెవ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని బంజార కాలనీలో గల ఎల్షద్దాయి ప్రార్థనా మందిరంలో మంగళవారం నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుత నియోజకవర్గ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జె సుదర్శనం బైబిల్ లోని సందేశం అందించగా, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. జోసెఫ్ ఎన్నికను నిర్వహించారు. ఎన్నిక %ఖ% అనంతరం రెవ డాక్టర్ కె శ్రావణ్ కుమార్ ఎన్నికైన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కోదాడ టౌన్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా పి.పాల్ చారి, ప్రధాన కార్యదర్శిగా జె. దానియేలు, ట్రెజరరీగా జి.ఆమోస్, ఉపాధ్యక్షులుగా పి.వినోద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె. సురేష్, గౌరవ అధ్యక్షులుగా ఆర్. జోసెఫ్ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్లుగా టి. ప్రభుదాసు, ఇ. అబ్రాహాము, పి. మార్టిన్ లూతర్, వి. జాన్ పాల్, కె. సతీష్, కె. ప్రసన్న కుమారిలు ఎన్నిక కాగా కోదాడ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా షేక్. కొర్నేలిబాబు, ప్రధాన కార్యదర్శిగా జి. దానియేలు, ట్రెజరరీగా యు. యోసేపు, ఉపాధ్యక్షులుగా కె. ఏసుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి. సైమన్, గౌరవ అధ్యక్షులుగా సమాధానం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్లుగా నాగేశ్వరరావు, ఎల్లయ్య, డేవిడ్ సన్, ఎస్కే వినయ్, సత్యం బాబు, యెషయా, బెంజిమన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కాంపాటి శ్రీనులు నూతనంగా ఎన్నికైన పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీల వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ట్రెజరర్ పరంజ్యోతి, కోర్ కమిటీ వైస్ చైర్మన్ కె. యెషయా, నియోజకవర్గ జాయిన్ సెక్రటరీ సామ్యూల్, మునగాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు సిహెచ్. ఆదాము, మోతే మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఎల్. లాజర్, చిలుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పి. రమేష్, అనంతగిరి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు కె. రామారావు, నడిగూడెం మండల పాస్టర్స్ ప్రతినిధి బి. గాబ్రియేల్, యెషయా, నియోజకవర్గ జాయిన్ సెక్రటరీ సామ్యూల్, మునగాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు సిహెచ్. ఆదాము, మోతే మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఎల్. లాజర్, చిలుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పి. రమేష్, అనంతగిరి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు కె. రామారావు, నడిగూడెం మండల పాస్టర్స్ ప్రతినిధి బి. గాబ్రియేల్, కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## రక్త పరీక్ష ఫలితం రాక బాధితులు ఆందోళన... సూపర్డెంట్ దశరథ కు ఫిర్యాదు చేసిన వైనం...



అక్షరవిజేత కోదాడ
పట్టణంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్ష ఫలితం రాక బాధితులు మంగళవారం ఆందోళన వ్యక్తం చేస్తూ సూపర్డెంట్ దశరధికు ఫిర్యాదు మంగళవారం చేశారు. పట్టణంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన శ్రీకాకోళ్ల పరిపూర్ణాచారికి గత మూడు రోజుల నుంచి జ్వరం రావడంతో ఈనెల 22వ తేదీన ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రభుత్వ వైద్యశాలలో రక్త పరీక్ష నమూనా ఇవ్వడం జరిగింది. రక్త పరీక్ష ఫలితం రాకపోవడంతో మంగళవారం నాడు చరవాణి ద్వారా సమాచారం కూడా రాలేదు. ఫలితం రాకపోవడం ఏంటని వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. రక్త పరీక్ష ఫలితాన్ని ఇప్పించాలని సూపర్డెంట్ దశరథ కు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే ఆన్లైన్లో వచ్చిన రిపోర్టు పరిశీలిస్తే మిస్ లేబుల్డ్  శాంపిల్ అని వచ్చింది అని బాధితులు తెలుపుతున్నారు. చదువుకున్న వ్యక్తులము మాకె ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.దీనిపై సూపర్డెంట్ దశరథ స్పందించి మాట్లాడుతూ దీనికి కారణాలను పరీక్షించి చర్యలు తీసుకుంటామని వారికి మెమోలు కూడా జారీ చేస్తామని తెలిపారు.

## ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు అవగాహన

**అంగన్వాడీ కేంద్రంలోనే పౌష్టికాహారం**

**అంగన్వాడీ కేంద్రంలో అక్షర బ్యాసం**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజా**






అక్షర విజేత రాజేంద్రనగర్
రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి సెక్టార్ బాబుల్ రెడ్డి నగర్ లో అనిత టీచర్ అంగన్వాడీ కేంద్రం,మాధవి టీచర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షర బ్యాసం మంగళవారం వారి సెంటర్ లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా  ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజా హాజరయ్యారు. అనంతరం సరస్వతిదేవి పూజ కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు అక్షర బ్యాసం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది.
అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు.
అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనిత, అంగన్వాడీ టీచర్ కనకవ్వ, అనిత, మాధవి,ఆర్పీ హేమలత, ఆశ వర్కర్ లక్ష్మి, రేణుక, మంగ, మణెమ్మ, సునీత శర్మ, సంగీత, ఇంద్ర పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూలై 24,2024

# వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!


## మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!

అక్షర విజేత, శివంపేట.




వర్షాల నేపథ్యంలో శివంపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. అనంతరం పబ్బ మహేష్ గుప్త శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వర్షం పడేటప్పుడు చెరువులు వాగులు వద్దకు మత్స్యకారులు ప్రజలు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదన్నారు. రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిల్లలు మహిళలు వృద్ధులు తోడు లేకుండా బయటకు వెళ్లవద్దని అదేవిధంగా వైరల్ ఫీవర్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో వేడి నీటిని త్రాగాలని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమలు ఈగలు చేరకుండా ఉండేందుకు డ్రైనేజ్ వాటర్ నిల్వ ఉంచకుండా చూసుకోవాలని అన్నారు. వానలో తడిసి జలుబు గొంతు నొప్పి వస్తే వెంటనే డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలని శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలం డ్యామ్ కు పెరుగుతున్న వరద ఉధృతి



అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్టు :

శ్రీశైలం డ్యాం జలాశయానికి రోజురోజుకు వరద ఉధృతి గణనీయంగా పెరుగుతుంది. జూరాల ప్రాజెక్టు నుంచి1,51,481 క్యూసెక్కుల వరద నీరు వస్తుంది. శ్రీశైలం డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను మంగళవారం సాయంత్రానికి 841.30 అడుగులు చేరింది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215. 807 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం నీటినిల్వ 63.8090 టీఎంసీలుగా నమోదయింది. కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

# క్రిస్టియన్ స్మశాన వాటిక స్థలం కొరకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం.



అక్షరవిజేత కోదాడ

పట్టణంలో క్రిస్టియన్ స్మశాన వాటిక స్థలం కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు నియోజకవర్గం అధ్యక్షులు రెవ డా వి యేసయ్య పాస్టర్ మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములో సుమారు 25000 జనాభా కలిగి వున్నాం అన్నారు. ఎవరైనా మరణిస్తే సరైన రీతిగా పాతి పెట్టడానికి స్థలం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వి శ్రీనివాస గౌడ్, టౌన్ పట్టణములో సుమారు 25000 జనాభా కలిగి వున్నాం అన్నారు. ఎవరైనా మరణిస్తే సరైన రీతిగా పాతి పెట్టడానికి స్థలం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వి శ్రీనివాస గౌడ్, టౌన్ అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై ఓరి నాట్లు వేసి నిరసన

-శారద కాలనీ వాసి
-ఆరేల్లి కృష్ణ.... సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



అక్షర విజేత: మహబూబాబాద్ ప్రతినిధిః

10 సంవత్సరాల క్రితం ఏర్పడిన కాలనీలో మౌలిక వసతులు కల్పించాలంటూ సీ.పీ.ఐ. ఎం.ఎల్.(న్యూ డేమోక్రసి) పార్టీ ఆద్వర్యంలో రహదారి పై కాలనీ మహిళలు వరి నాట్లు వేసి నిరసన చేపట్టిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య నగర్ లో చోటు చేసుకుంది.కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సీ.పీ.ఐ(ఏం.ఎల్)న్యూ డేమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ.... చినుకు పడితే రహదారులు బురద మయంగా మారి మడుగులను తలపించడమే గాకుండా రాత్రి వేళ రహదారి పై నడవాలంటే విష పురుగులతో భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో అంతర్గత రహదారులు , తాగునీరు , విద్యుత్ , విద్య... మురుగు కాల్వల వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవ్వరూ పట్టించుకోలేదని వాపోయారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీ లకు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలి

## ?బిజెపి ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్

## మానకొండూర్ ఎమ్మార్వో కు వినితి పత్రం

అక్షర విజేత, మానకొండూరు:



తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చి ఇప్పటికీ ఎనిమిది నెలలు అవుతోంది. అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనే సామెత లాగా రేవంత్ రెడ్డి పాలన ఓబీసీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండు చేస్తూ.. బిజెపి ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్ ఆద్వర్యంలో మానకొండూర్ మండల ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చ జిల్లా ప్రబారి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి మరియు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారని బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదని అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారని సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుందని ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదని కావున

పై విషయాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మీ ద్వారా ప్రభుత్వము దృష్టికి తీసుకురావడం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు, నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎదులాపురం అశ్విన్ తేజ, కార్యదర్శి నందగిరి బలరాం, ఆరేపల్లి సునంద్ కుమార్, కోశాధికారి మీస రమనయ్య, సీనియర్ నాయకులు బుద్దుల తిరుపతి, బిజెపి మండల అధ్యక్షులు బాషాబోయిన ప్రదీప్ యాదవ్, నాయకులు ఆరేపల్లి క్రాంతి, వంగళ విష్ణు, సత్యనారాయణ, అంబటి రాజయ్య, ఆదిమూలం శ్రీకాంత్, వైద వైదిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ




అక్షర విజేత మరిపెడ:-

రాష్ట్రంలో రైతాంగ కార్మిక ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా నిధులను కౌలుదారులకు రైతులకు వృద్యాప వితంతు వికలాంగుల కొత్త పింఛన్లను తక్షణమే మంజూరు చేయాలని మరిపెడ ఎమ్మార్వో గారికి వినపత్రాన్ని అందించడం జరిగింది అలాగే మరిపెడ మండల లోని వివిధ సమస్యలపై కూడా తక్షణమే పరిష్కరించాలని మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని మరిపెడ మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ పునరుద్ధరించాలని బురదమయంగా ఉన్న కాలనీ రోడ్లను సిసి రోడ్ల గా మార్చాలని అంటువ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాలలో ప్రభుత్వ వైద్యులు వైద్య సేవలు అందించాలని ఎరువుల కొరత లేకుండా చూడాలని మొదలగు తదితరుల డిమాండ్లతో వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్ యాకన్న అంజి దయాకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# కారు బైక్ ఢీకొని సిఆర్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి...

అక్షరవిజేత కోదాడ

కారు బైక్ ఢీకొని సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్నగర్ బైపాస్ 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోనీ అంబేద్కర్ కాలనీకి చెందిన, చింతా రాజు (23) సిఆర్పీఎఫ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. పట్టణంలోని ఉత్తం పద్మావతి కాలనీలో తన సొంత ఇల్లు నిర్మించుకుంటున్న క్రమంలో ఇంటికి వాటర్ కొట్టేందుకు వెళ్లి తన ద్విచక్ర వాహనంపై తిరిగి గాంధీనగర్ కు వస్తున్న క్రమంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు వెనుక నుండి ఢీకొట్టడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



క్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకంలో అర్హత గల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకును సందర్శించి రుణమాఫీ పథకం నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రారంభించిన రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా 1 లక్ష రూపాయల లోపు రుణం రైతుల ఖాతాలలో నిధుల జమపై దృష్టి సారించాలని రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా నిబంధనల మేరకు జమ అయిన రుణ మొత్తాన్ని రైతులకు చెల్లించాలని తెలిపారు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకుడిస్ట్రిక్ట్ అధికారి వి జోషి ఆసిఫాబాద్ తాసిల్దార్ దేశబాండే బ్యాంకు మేనేజర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

STAY CONNECTED
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## జాతీయ విద్యా విధానం అమలు పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం



అక్షర విజేత, గోపాలపురం

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం. దేవరపల్లి మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజున ఎఫ్ ఎల్ ఎన్కా.ర్యక్రమాలను నిర్వహించి వివిధ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు సెమినార్లు నిర్వహించారు. విద్యార్థుల ప్రాథమిక స్థాయిని అభివృద్ధి పరచడానికి భాష మరియు గణితములలో ప్రాథమిక భావనలను అవగాహన పరచడానికి వివిధ రకము లైన కృత్యములను ఉపాధ్యాయులు తయారుచేసి విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులను పాఠశాలలకు ఆహ్వానించి వారి స్థాయిని తెలుసుకునే విధంగా సెమినార్లను నిర్వహించారు. మరియు వారోత్సవములలో చివరి రోజు 29 జూలై 2024 నాడు సోమవారం నాడు శుభదిన్ భోజనం ఏర్పాటు చేయడానికి దాతల సహకారం తీసుకుని వారి పేరున విద్యార్థులకు ఒక స్వీట్ గాని పండు గాని ఏర్పాటు చేయవలసిందిగాప్రధానోపాధ్యాయులకు సూచించారు
మండల విద్యాశాఖ అధికారులు ఎం. తిరుమల దాసు కె ఆర్ ఎస్ వి.వి. అప్పారావు లు శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో పర్యవేక్షించుచున్నట్లు తెలియజేశారు. జాతీయ విద్యా విధానము అమలు జరిగే నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ శిక్ష సప్తాహ అనే కార్యక్రమంలో జాతీయస్థాయిలో ఈనెల .22 నుంచి నిర్వహించు చునట్లు తెలిపారు. వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తయారు చేయబడిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్,టీ ఎల్ ఎం ప్రదర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి వాటి విశిష్టతను తెలియజేశారు.

## తెలంగాణకు నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్





అక్షర విజేత పిట్లం

కంద్రం తెలంగాణకు బడ్జెట్లో నిరాశపరిచింది రైతును రాజునుచేయాలని సంకల్పంతో భారతదేశంలోఏ రాష్ట్రంలో లేని విధంగా లోటు బడ్జెట్ ఉన్న కూడా తెలంగాణ రాష్ట్రం రైతు రుణమాఫీ చేసి రైతన్నకు చేయూతనిస్తుంటే నేడు కేంద్రం ప్రకటించిన వార్షిక బడ్జెట్లో తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల పట్ల కేంద్ర వైఖరి మరో మారు బట్టబయలైంది 8 మంది బిజెపి ఎంపీలను గెలిపించి ఢిల్లీకి పంపితే కాళీ సూట్ కేస్ ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది పక్కన ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కొన్ని వేల కోట్ల నిధుల వరద ఇవ్వడం మన రాష్ట్రానికి మొండి చేయి చూపించింది గత 10 సంవత్సరాలుగా కేంద్ర బడ్జెట్ విషయంలో తెలంగాణను చిన్నచూపు చూస్తుంది10 ఏండ్లు అయిన పైసా తీసుకురాని 8 మంది బిజెపి ఎంపీలు ఆత్మ విమర్శన చేసుకోవాలి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ,కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వుసే లేదు హైదరాబాద్ -బెంగళూరు తో కారిడార్ తోపాటు హైదరాబాద్- నాగపూర్ కూడా ప్రకటించేది ఉండే ప్రకటించి ఉంటే ఉత్తర తెలంగాణ బాగుపడుతుండే బిజెపిఎంపీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కాదు ముందుకేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినిధులుతీసకొని తర్వాత రాష్ట్రంలో అడుగు పెట్టాలి కేంద్రానికి వస్తున్న పన్నులు కీలకపాత్ర తెలంగాణ రాష్ట్రానికి ఉంది అని జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచార హైదరాబాద్ -బెంగళూరు తో కారిడార్ తోపాటు హైదరాబాద్- నాగపూర్ కూడా ప్రకటించేది ఉండే ప్రకటించి ఉంటే ఉత్తర తెలంగాణ బాగుపడుతుండే బిజెపిఎంపీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కాదు ముందుకేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినిధులుతీసకొని తర్వాత రాష్ట్రంలో అడుగు పెట్టాలి కేంద్రానికి వస్తున్న పన్నులు కీలకపాత్ర తెలంగాణ రాష్ట్రానికి ఉంది అని జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ బొడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో గుణాత్మకమైన విద్యను అందించాలి

అక్షర విజేత సిద్దిపేట



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపు పై కలెక్టర్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ నోడల్ అధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించుటకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు మరియు ఇతర కార్యక్రమాల ద్వారా కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేస్తూ విద్యార్థులలో గుణాత్మకమైన అభ్యసన శక్తిని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది మరియు విద్యాశాఖ అధికారులదని అన్నారు. విద్యార్థుల అభ్యసన సమస్యల ప్రకారం ఏ, బి, సి గ్రూపులుగా వర్గీకరించి తక్కువ అభ్యసన సామర్థ్యం గల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి వారు ఏ యే సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆయా సబ్జెక్టుల్లో అర్థమయ్యేలా ప్రత్యేక బోధన చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి కేస్ షీట్ రూపొందించి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించాలని అన్నారు. మార్కుల లక్ష్యంగా కాకుండా విజ్ఞానం లక్ష్యంగా బోధన చేస్తే ఆటోమెటిగ్గా పరీక్షల్లో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శిస్తారని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో గేమ్స్ కమిటీ, డిబేట్స్ కమిటీ, కల్చరల్ కమిటీ, డ్రాయింగ్ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి ఆయా కమిటీలలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనేలా చేయాలని అలా చేసే విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ బాగుంటదని అన్నారు. ప్రభుత్వం అన్ని స్కూళ్ల లైబ్రరీలకు అనేక విజ్ఞాన పుస్తకాలను పంపించిందని వాటిని విద్యార్థులు ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు.
విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూడాలని, అన్ని పాఠశాలలో టెస్ట్ బుక్స్ పంపిణీ చేసి వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని, మధ్యాహ్న భోజనం వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది రిజిస్టర్ ను పక్కాగా మైంటైన్ చేయాలని అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ని ఆదర్శంగా తీసుకొని అడ్మిషన్ కోసం పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా కొద్దు బాబోయ్ ఆ సంగారెడ్డి కంపు

**గుండ్లమాచునూర్ లో డంపింగ్ యార్డ్ వద్దని గ్రామస్తుల ఆందోళన**

**పరిశ్రమల వాసనతోనే ప్రజలు అనేక అవస్థలు పడితుంటే మరో వాసన ఎందుకు**

**ఆదర్శ పాఠశాల వద్ద డంపింగ్ యార్డు ఏమిటీ..? పేద పిల్లలంటే ఇంత చిన్నచూపా..?**

**డంపింగ్ యార్డ్ దుర్వాసన వలన గ్రామ ప్రజలు రోగాల పాలు**

**అధికారులకు వ్యతిరేకంగా పలు నినాదాలు చేసేది లేక అధికారులు తిరుగుపయనం**

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:





హత్నూర మండలంలోని గుండ్ల మాచునూర్ గ్రామ శివారులో గల మోడల్ స్కూల్ వద్ద డంపింగ్ యార్డ్ ను నిర్మిస్తామని అధికారులు భూమిని చదును చేస్తుంటే గ్రామస్తులు అడ్డుపడ్డారు. తమ గ్రామంలోని డంపింగ్ యార్డ్ పెట్టవద్దంటు నిరసన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ దుర్వాసన వలన గ్రామ ప్రజలు రోగాల పాలు అవుతారని అడ్డుపడ్డారు. సంగారెడ్డి నుంచి తీసుకొచ్చిన చెత్త చెదారం తమ గ్రామ శివారులో వేయడం సరికాదని అన్నారు. పేద పిల్లలు చదువుకునే హాస్టల్ వద్ద డంపింగ్ యార్డు ఏర్పాటు చెయ్యడం ఏమిటని ప్రశ్నించారు. పరిశ్రమల కాలుష్యం తోనే ఇక్కడి ప్రజలు అనేక అవస్థలు పడుతుంటె ఇక సంగారెడ్డి మున్సిపాలిటీ కంపు తమకెందుకని గుండ్లమాచునూర్ గ్రామస్తులు అధికారుల తీరు పై ఆగ్రహ వ్యక్తం చేస్తూ నిరసనలు తెలిపారు. కంది మండలం ఆరుట్ల శివారులోని సర్వే నెంబర్ 133 లొ గల ప్రభుత్వ భూమిలో సంగారెడ్డి మున్సిపాలిటీ చెత్త కొరకు డంపింగ్ యార్డు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అంతే కాకుండా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం నాడు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. గుండ్లమాచునూర్ గ్రామానికి అతి సమీపంలో డంపింగ్ యాడ్ పనులు కొనసాగుతుండగా ఇదివరకే ఆ గ్రామస్తులు పలుమార్లు అడ్డుకున్నారు. మంగళవారం ఉదయం కంది తహసీల్దార్ జయలక్ష్మి, హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్, సంగారెడ్డి మున్సిపాల్ కమిషనర్ చౌహన్ ప్రసాద్ లు పోలీసు సిబ్బందితో గుండ్ల మాచూనూర్ గ్రామానికి చేరుకొని స్థానికులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. తమ గ్రామాన్ని ఆనుకుని ఉన్న పరిశ్రమల నుంచి వెలువడే విషవాయువులతో ఇప్పటికే సతమతమవుతూ గ్రామంలో ఉండలేకపోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇక డంప్ యార్డ్ నిర్మాణం చేపడితే గ్రామంలో ఎలా ఉండేదని వారు అధికారులను నిలదీశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని అధికారుల తీరుపై ఆగ్రహ వ్యక్తం చేశారు. డంప్ యార్డ్ నిర్మాణం వద్దే వద్దంటూ మొండికేసి కూర్చున్నారు.

## పొంగిపొర్లుతున్న నల్లవాగు మత్తడి



అక్షర విజేత జుక్కల్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగరావు పల్లి గ్రామ శివారులో నల్లవాగు మత్తడి పొంగిపొర్లుతుంది గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న జడివానతో జలకల సంతరించుకుంది. రాష్ట్రంలో అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షానికి నల్లవాగు మత్తడి పొంగిపొర్లుతుంది. గత నెలలో వర్షం పడకపోవడంతో మత్తడి ఎడారిని తలపించింది. నల్ల వాగు మత్తడి కుడి ఎడమ కాలువ కింద పదిహేడు వందల ఎకరాలు సాగు అవుతుంది ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న వర్షాలు కురువకపోవడంతో రైతులు వరి నాట్లు వేసుకోకుండా ఉండిపోయారు. వానలు హెూరుగా కురవడంతో నల్లవాగు జోరుగా ప్రవహిస్తుంది. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి నల్ల వాగు మత్తడి నిండి పొర్లడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. వర్షం నీటితో నిండిన నల్లవాగు ముత్తడి కుడి ఎడమ కాలువల నుంచి సాగునీరందుతుండడంతో రైతులు వరినాట్లకు సిద్ధమయ్యారు. దేవుళ్లకు మొక్కిన మొక్కులు ఫలించి వానలు కురుస్తున్నాయి అంటూ పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మానవత్వం చాటిన కానిస్టేబుల్



అక్షర విజేత సిద్దిపేట

డీఎస్సీ పరీక్ష రాయడానికి వచ్చిన ఓ దివ్యాంగురాలిని కానిస్టేబుల్ వెంకటేష్ సెక్యూరిటీతో కలసి పరీక్ష కేంద్రంలోని తీసుకెళ్లి మానవత్వాన్ని చాటారు. సిద్దిపేట- కరీంనగర్ రోడ్డులోని వెరిటస్ వర్చుస్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్లో డీఎస్సీ పరీక్ష రాయడానికి వచ్చిన దివ్యాంగురాలు మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడింది. ఇది గమనించి అక్కడే విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ఆమెను సెంటర్లోకి తీసుకెళ్లారు.

## కళ్యాణి ప్రాజెక్ట్ రెండు గేట్లు ఎత్తివేత



అక్షర విజేత జుక్కల్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ డివిజన్ పరిధిలో కళ్యాణి ప్రాజెక్టులోకి 650 ఇన్ ఫ్లో రావడంతో రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువన ఉన్న కళ్యాణి ప్రాజెక్టులోకి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మంగళవారం 650 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని నీటిపారుదల శాఖ ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. దీంతో కళ్యాణి ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 409.50 మీటర్ల కాగా ప్రస్తుతం 408.50 మీటర్ల నీరు నిల్వ ఉందని ఎగువ నుండి వస్తున్న నీటిని ప్రాజెక్టు నిండుకోవడంతో నీటిని ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తివేసి 450 క్యూసెక్కుల నీటిని దిగువ ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు. ప్రధాన కాలువలోకి మంగళవారం రోజున విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వర్షాభావంతో వాగులు, వంకలు కూడా వర్ధనీటితో ప్రవహిస్తునందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. పశువుల కాపర్లు అటువైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం జూలై 24,2024
హైదరాబాద్


## పిట్లం మండలంలో 9 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ:



అక్షర విజేత పిట్లం

కామారెడ్డి జిల్లా పిట్ల మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారని ఎంపీడీవో కమలాకర్ తెలిపారు. మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 9 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు వేరొక చోటికి బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. వీరి స్థానంలో కొత్తగా వచ్చిన గ్రామపంచాయతీ కార్యదర్శులు పదవి బాధ్యతలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. బదిలీ అయినా గ్రామపంచాయతీ కార్యదర్శులకు శాలువతో సన్మానించినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి మరియు మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



అక్షర విజేత పిట్లం.

పిట్లం: మండల కేంద్రం అయిన పిట్లం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత ఆంగ్ల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా ఏకరూప ధు రుస్తూలను ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రవేశ పెడుతున్న పథకాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు నెం 22 లో పర్యటించిన అడీషనల్ కలెక్టర్





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలో శుక్రవారం రోజు రాత్రి రెండు గంటలకు కురిసిన భారీ వర్షనికి వార్డు నెం 22లోని పలు ఇంటి గోడలు కూలిపోయి ఇండ్లలోకి మురికి నీరు చేరాయి. దీంతో మంగళవారం అడిషనల్‌కలెక్టర్ దీపక్ తివారి వార్డులోని కూలిన గోడలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరద నీటి ప్రవాహానికి నష్టపోయిన వారికి నష్ట పరిహారం ఇప్పించాలని వార్డు కౌన్సిలర్ లావణ్య శరత్ ముదిరాజ్ అడిషనల్ కలెక్టర్ ని కోరారు.

## ఖమ్మం నగర సమస్యలు పరిష్కరించాలి... యర్రా శ్రీకాంత్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు-





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

నగరంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని కుక్కలు బెడద విపరీతంగా పెరిగింది రోడ్ల పై విపరీతంగా తిరుగుతూ పాదచారులను. సైకిల్ మోటార్ సైకిల్ పై వెళ్లే వారిని వెంబడించి గాయపరుస్తున్నాయి చిన్నపిల్లలపై స్కూల్ కి వెళ్లే పిల్లలపై దాడి చేసే కరుస్తున్నాయని కుక్కల బెడదను నివారించాలని ఖమ్మం నగరంలో అనేక రోడ్లు దెబ్బతిన్నాయని గుంటలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే వీటి మరమ్మతులు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకోలు నీరజ కు విజ్ఞప్తిచేశారు.. ఈరోజు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కు సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఖమ్మం నగర సమస్యలపై మెమోరాండం ఇవ్వటం జరిగింది.. ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలలో రోడ్లన్నీ గుంటలుగా ఏర్పడ్డాయని వాహనదారులు ప్రమాదాన్ని గురవుతున్నారని వెంటనే మరమ్మతు చేయాలని మరోవైపు కుక్కలు బెడద పందుల బెడద తీవ్రంగా ఉందని కుక్కలు నగరంలోని అన్ని ప్రమాదకరంగా మారాయని పిల్లలు ప్రజలపై దాడి చేస్తున్నాయని దీని కారణంగా అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కుక్కలను పట్టుకొని దట్టమైన అడవి ప్రాంతంలో వదిలి పెట్టాలని యుద్ధ ప్రాతిపదికపై ఈ చర్యలు చేపట్టాలని కుక్కలు పట్టే వారిని పి లిపించాలని కోరారు ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించి సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని పారిశుద్ధ్యన్ని పరిరక్షించాలని వర్షాకాలం కారణంగా దోమ కాటుతో విష జ్వరాలు డెంగు,మలేరియా వచ్చే ప్రమాదం ప్రమోదం ఉన్నదని దోమల నిర్వహణకు చర్యలు చేపట్టాలని డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు .మేమో రాండంఇచ్చిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు వై .విక్రం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు. ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు మండల నాయకులు ఎస్ కే వి ఏ మీరా టూ టౌన్ కార్యదర్శి బోడబట్ల సుదర్శన్ 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ నేషనల్ మార్ట్ లో కల్తీ వస్తువులతో నయా దందా

అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరో

తినబోతూ ప్యాకింగ్ తెరిస్తే పురుగులు పట్టిన ఖర్జూర పండ్లునాసిరకమైన వస్తువులతో మోసపోతున్న కొనుగోలు దారులు అధికారులారా అమ్యమ్యాలు పక్కన పెట్టి ఇటు ఓ కన్నేయండివిచ్చల విడిగా మార్కెట్‌లో కల్తీ ఆహారపదార్థాలు..ఇదేంటి అని అడుగుతే ఎవరికి కాంప్లైట్ చేసుకుంటారో చేసుకోండి అంటున్నా సేల్స్ మేనేజర్ చలపతి. తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఖర్జూర పండ్లు,సుగంధ ద్రవ్యాలు, నెయ్యి, డాల్డా, పోపు గింజలు, మసాల దినుసులు, పొడులు, పసుపు, కారం, తదితర వస్తువులతోపాటు పచ్చళ్లను పాలిథిన్ ప్యాకెట్లలో ప్యాక్ చేసి హెూల్‌సెల్, రిటైల్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఆయా షాపుల నుంచి దుకాణాల ద్వారా వినియోగదారులకు చేరుతున్నాయి.ఇలా కల్తీ ఆహార పదార్థాల నివారణకు తూనికలు, కొలతలు, పౌర సరఫరాలు, కల్తీ నిరోధక శాఖ, విజిలెన్స్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారని వినియోగదారుల నుంచి తరచూ వింటున్న మాటలు కనీస నాణ్యత ప్రమాణాలు కరువు ఆహార పదార్థాల తయారీలో ఉత్పత్తిదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. అదిరిపోయే ప్యాకింగ్ లతో వినియోగదారులను ఆకర్షించడానికి ఒకటి కొంటె మరోటి ఉచితం అనే ఆఫర్లతో నాసిరకమైన ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు మారుమూల గ్రామాలలో జరుగుతుందంటే ఎవరూ పట్టించుకోరు అనుకోవచ్చు కానీ షాద్ నగర్ లాంటి నగరాల్లో అది కూడా ఆకర్షణీయమైన ప్రకటనలతో ఈ మధ్య నూతనంగా ప్రారంభించిన నేషనల్ మార్ట్ సూపర్ మార్కెట్లో 176 రూపాయలకు ఒకటి కొంటే మరోటి ఉచితం అంటూ ఖర్జూర పండ్లను ఎలిఫెంట్ డేట్స్ పేరుతో విక్రయిస్తున్నారు. ఒకటి కొంటే ఒకటి ఉచితం అనే ఆఫర్లతో సాధారణ జనాలను ఆకర్షిస్తున్నారు. శనివారం ఓ వినియోగదారుడు ఎలిఫెంట్ డేట్స్ పేరుతో ఉన్న ఖర్జూర పండ్లను కొని ఇంటికి తెచ్చుకున్నాడు.తీరా తిందామని ప్యాకింగ్ ఓపెన్ చేస్తే పురుగులు పట్టిన నాసిరకమైన ఖర్జూర పండ్లు దర్శనమిచ్చాయి ఒక్కసారిగా షాక్ కు గురైన వినియోగదారుడు. వాటిని అలాగే ఉంచి మరుసటి రోజున నేషనల్ మార్ట్ యాజమాన్యానికి తెలియజేస్తే వారి స్పందన మరోలా ఉంది దానికి బదులు మరోటి తీసుకెళ్లండి లేదంటే డబ్బులు తిరిగి ఇచ్చేస్తామంటూ నిర్లక్ష్యమైన సమాధానాలు చెప్తున్నారని వినియోగదారుడు వాపోతున్నాడు ఇలా నాసిరకమైన వస్తువులను అంటగడుతూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని సదరు వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఈ ఖర్జూర పండ్లను తింటే వచ్చే లాభాలేంటో తెలియవు గాని వర్షాకాలంలో రోగాలు మాత్రం తప్పకుండా వస్తాయి ఈ నాసిరకమైన వస్తువులను ప్రజలు కొనుగోలు చేసి వ్యాధుల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్న ఆహార తనికి అధికారులు మాత్రం ఈ కల్తీ వస్తువులను తయారు చేస్తున్న ముఠాలపై ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని సదరు వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఈ ఖర్జూర పండ్లను తింటే వచ్చే లాభాలేంటో తెలియవు గాని వర్షాకాలంలో రోగాలు మాత్రం తప్పకుండా వస్తాయి ఈ నాసిరకమైన వస్తువులను ప్రజలు కొనుగోలు చేసి వ్యాధుల బారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్న ఆహార తనికి అధికారులు మాత్రం ఈ కల్తీ వస్తువులను తయారు చేస్తున్న ముఠాలపై ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అంటున్నారుఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించేందుకు ఆహార నాణ్యత, ప్రమాణాల చట్టం 2006ను అనుసరించి ఎఫ్ఎస్ఎస్ఏఐ ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నియంత్రణ సంస్థను భారత ప్రభత్వం ఏర్పాటు చేసింది. ఎలాంటి ప్యాకేజీ ఆహార పదార్థాలను ఉత్పత్తి, మార్కెటింగ్ చేయాలన్నా సంస్థ నుంచి లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు బీమా పథకం 2024 వ్యవసాయ విస్తరణ



అక్షర విజేత

మండలంలోని బున్యాదిపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు బీమా పథకం 2024 గురించి వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ (రైతు సామూహిక సభను) ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా గతంలో రైతు బీమా చేయించుకున్న రైతుల వివరాలను మరియు కొత్తగా పట్టాదారు పాస్బుక్ వచ్చిన రైతుల వివరాలను అందరి సమక్షంలోచదివి వినిపించడం జరిగింది. ముఖ్యంగా రైతు బీమా లో ఏమైనా తప్పులు మరి ఆధార్ కార్డులు పుట్టిన తేదీ మరియు నామిని వివరాలు మార్చుకోవాల్సిన సవరణలు చేసుకోవాలంటే వ్యవసాయ విస్తరణ అధికారులు కలవాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఈ పథకము చనిపోయిన రైతుకు ఐదు లక్షల రూపాయలను రైతు యొక్క నామిని జమ చేయడం జరుగుతుందని కావున ఈ పథకాన్ని అందరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా గతంలో రైతు బీమా చేయించుకుని రైతులు వయసు నిర్ధారణ కొరకై ఆధార్ కార్డు లోని వయసును తీసుకోవడం జరుగుతుంది. గ్రామస్థాయిలో ఉండే రైతు సోదరులు ప్రతి రైతు చేయించుకుంటే లబ్ధి చేకూరుతుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రాప్ లోన్ లో భాగంగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగింది. ఏమైనా ప్రాబ్లమ్స్ ఉంటే సందేహాలు ఉంటే రైతు సోదరులు తమ పాసుబుక్ ఆధార్ కార్డు తీసుకుని వ్యవసాయ కార్యాలయం సంప్రదించవచ్చని వ్యవసాయస్థానాధికారి తెలియజేయడం జరిగింది. రైతు సోదరులు ఉన్న క్రాప్ లోనూ రుణమాఫీ స్థితి తెలియజేస్తున్నామని ఏఈఓ. గ్రామసభలో తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్,పంచాయత్ కార్యదర్శి బాలరాజు కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటేష్ సాగర్,నరేందర్, శ్యామ్,మౌలాలి, వెంకటయ్య, వీరస్వామి,రాముడు, ధర్మయాగౌడ్, రామస్వామి, సాయన్న, పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత- డాక్టర్ విజయబాబు





అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: ఏలేశ్వరం పట్టణంలోని స్థానిక విజయ నర్సింగ్ హెూమ్ లో ప్రముఖ సీనియర్ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలకు వెళ్లి విద్యార్థి దశ నుండి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని,ప్రతి దుకాణాల దగ్గర చెత్త బుట్టలను ఏర్పాటు చేసి చెత్తను బుట్టలో వేయాలని అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణపై పట్టణ పురవీధుల గుండా ర్యాలీలు నిర్వహించాలని ఆయన అన్నారు.ముందుగా ఈనెల 27వ తారీఖున మధ్యాహ్నం 3 గంటలకు మీటింగ్ ఏర్పాటు చేసుకుని మీటింగ్లో సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని అనంతరం పర్యావరణ పరిరక్షణపై ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కర్రోతు సత్యనారాయణ,సీనియర్ జియాలజిస్ట్ తిరగటి సత్యనారాయణ,లయన్స్ క్లబ్ అధ్యక్షులుఅనుసూరినాగేశ్వరరావు,గొళ్ళ నాగేశ్వరరావు,ఆదిమూలం కనక విజయ్,సీనియర్ జర్నలిస్ట్ వేల్పులుసూరిబాబు,రౌతుసహదేవుడు,నారాయణరావు,అలమండ మధు,వూర నాని,కోట శ్రీనివాస చక్రవర్తి, నర్ల చిదంబరం తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి తుకారం బట్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆస్పత్రికి వచ్చిన గర్భిణులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆస్పత్రి స్టోర్ రూమ్ పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు గర్భిణీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు సలహాలు చేయాలన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్రిటికల్ గా ఉన్న కేసులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలే తప్ప ప్రైవేట్ ఆసుపత్రికి పంపించకూడదని సూచించారు ఆసుపత్రి వైద్యుడు మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళమని రోగులకు సూచించగా ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇస్తున్న సేవలు ప్రజలకు అందినప్పుడే నిజమైన సంక్షేమం సాధ్యమవుతుందన్నారు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు ఆశ కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం పదోన్నతి పొందిన పలువురు జిల్లా పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అభినందించారు ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు ఇదే విధంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ మరిన్ని పదోన్నతులు పొందుతూ జిల్లాకు వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకంలో అర్హత గల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకును సందర్శించి రుణమాఫీ పథకం నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రారంభించిన రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా 1 లక్ష రూపాయల లోపు రుణం రైతుల ఖాతాలలో నిధుల జమపై దృష్టి సారించాలని రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా నిబంధనల మేరకు జమ అయిన రుణ మొత్తాన్ని రైతులకు చెల్లించాలని తెలిపారు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపాం

ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకుడిస్ట్రిక్ట్ అధికారి వి జోషి ఆసిఫాబాద్ తాసిల్దార్ దేశబాండే బ్యాంకు మేనేజర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## జవహర్ నగర్ ముదిరాజ్ సంఘాని కి నిధులు కేటాయించాలని వినతి పత్రం



అక్షర విజేత జవహర్ నగర్ కాప్రా

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల భాగ్యనగర్ కాలనీ లో సర్వే నంబర్ 652. 400 గజాల స్థలము లో ముదిరాజ్ సంఘం కమిటీ హాల్ కొరకు ప్రభుత్వ నిధులతో పనులు ప్రారంభం చేసిన సోమ నర్సింగ్ రావు ముదిరాజ్,అనివార్య కారణాలవల్ల నిధులు పెండింగ్ లో ఉండగా పనులు ఆగిపోయాయి. మిగతా పనులు నిధులు మంజూరు అవ్వగానే ముదిరాజ్ కమిటీ హాల్ ప్రారంభం చేస్తాము అని తెలియజేశారు. జవహర్ నగర్ భాగ్యనగర్ కాలనీలో ముదిరాజ్ కమిటీ హాల్ కొరకు ఇచ్చిన సర్వేనెంబర్ 652 ఇంకా అక్కడ ఉన్న కాలనీ వాసుల ఇట్టి స్థలమును వేరే వాటికి కేటాయిస్తామని నిన్న సోమవారం తేదీ : 22-07-2024 భాగ్యనగర్ కాలనీ పెద్దమనిషి అలీ శేఖర్ ముదిరాజ్ జవహర్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోమ నర్సింగరావు ముదిరాజ్ కి తెలియచేయడం తో తక్షణమే భాగ్యనగర్ కాలనీ కి వెళ్లి చర్చించడం జరిగింది. మరుసటి రోజు తేదీ: 23-07-2024 మంగళవారం ఉదయం 8 గంటలకు జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో తోటకూర వజ్రష్ యాదవ్ కి జరిగిన విషయం తెలియజేయడం జరిగింది. ముదిరాజ్ సంఘం అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని గౌ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జవహర్ నగర్ ముదిరాజ్ సంఘం కు భారీ బడ్జెట్ కేటాయించేలా తోటకూర వజ్రష్ యాదవ్ తెలియజేసినారు జవహర్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోమ నర్సింగ్ రావు ముదిరాజ్ హామీ తీసుకోవడం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ వెంటనే కాప్రా ఎమ్మార్వో గారికి ఫోన్ చేసి సమస్యను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.జవహర్ నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోమ నర్సింగ్ రావు ముదిరాజ్ స్థానిక కార్పొరేటర్ కుతాడి సాయి,అరకల అనిల్ కుమార్ ముదిరాజ్, సాయి, పొన్నం రాజు,అల్లిశేఖర్ ముదిరాజ్యాకస్వామి,కాసుల రవి ముదిరాజ్, మాచర్ల సాయి కుమార్ ముదిరాజ్, పోచమైన నగేష్ ముదిరాజ్ వెంకట్ రెడ్డి, కుమార్, శ్రీశైలం, బాలకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు




అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన లో పథకాలను ప్రతి ఒక్కరికి అందించేలా మండల అధికారులు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తులను ఆన్ లైన్ లో పొందుపరచాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మండల అధికారులను ఆదేశించారు. మంగళవారం మోర్తాడ్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా విచ్చేసి సందర్శించి పరిశీలించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఎంతవరకు ఆన్లైన్ చేశారని, జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా స్వయంగా సంబంధిత రిజిస్టర్లను, కంప్యూటర్లను కూడ జిల్లా అదనపు కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ప్రజా పాలనలో పథకాలు అమలు కాని వారికి, తెలియని వారికి సైతం తెలిసేలా గ్రామాల్లోని కార్యదర్శుల ద్వారా ప్రజా పాలన పథకాలు అందించేలా ప్రచారం చేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన పథకాల దరఖాస్తులను స్వీకరించడంలో, ఆన్లైన్లో దరఖాస్తులను ఆన్లైన్ చేయడంలో, విధుల పట్ల, ప్రభుత్వ పథకాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మండల పరిషత్ సంబంధిత అధికారులకు హెచ్చరిస్తూ ఆదేశించారు. జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, మండల అభివృద్ధి అధికారిని తిరుమల, ఏ.పీ.వో. శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మరికల్ - ఎంపీడీవో పావని...



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ: మరికల్ మండల పరిధిలో ని వివిధ గ్రామాల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో పావని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరికల్ మండల పంచాయతీ ప్రత్యేక అధికారి,గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామాలలో ప్రతి రోజు పరివేక్షణ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలనీ పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని కోరడమైనది. మలేరియా,డెంగ్యూ,చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది గ్రామాలలో పరివేక్షణ చేస్తూ నీటి నిల్వలు లేకుండ జాగ్రత్తలు తీసుకొవాలని ప్రజలకు వివరించాలని ప్రజల ను అప్రమత్తం చేయాలనీ వైద్య సిబందికి మరియు వైద్య అధికారులకు కోరడమైనది. నిలువ నీటిలో బ్లీచింగ్ పౌడర్,అయిల్ బాల్స్ వేయాలన్నారు. ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని,దోమతెరలు వాడుకోవాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండ్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. తడి,పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. దోమల వ్యాప్తితో డెంగీ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై పారిశుధ్య కార్మికులు,సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్,క్లోరైడ్ పిచికారీ చేయాలనీ గ్రామ పంచాయతీ అధికారులను ఆయన కోరడమైనది.

## ఆర్టీసీలో యుద్ధ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలి -

### -ఆర్ఎం ఆఫీస్ వద్ద బాధిత కుటుంబాలు నిరసన.




అక్షర విజేత ఖమ్మం టౌన్ :- గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ లో ముఖ్యంగా ఖమ్మం రీజియన్ పరిధిలో కారుణ్య నియామక ప్రక్రియ చేపట్టడం లేదని బాధిత కుటుంబాలు ఈరోజు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మా యొక్క తల్లిదండ్రులు టీజీఎస్ ర్టీసీ సంస్థలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారు మరియు అనారోగ్యంతో మెడికల్ అన్ ఫిట్ అయినవారు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోవడంలేదని కారుణ్య నియామకాలు చేపట్టకుండా మా బ్రతుకులతో చెలగాటమాడుతున్నారని ఎద్దేవా చేశారు గత పది సంవత్సరాలుగా కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కూడా ఎటువంటి ప్రయోజనం లేదని వారు వాపోయారు బయట పని లేక కుటుంబాన్ని పోషించుకోలేక బ్రతికే అగమ్య గోచరంగా మారిందని ఖాళీలు లేవనే నెపంతో రీజినల్ మేనేజర్ గారు ఇన్ని సంవత్సరాలు ఆపటం సరికాదని ఔట్సోర్సింగ్ పద్ధతిలో అనేక మందిని రిక్రూట్ చేసుకుంటూ మాకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు తక్షణమే రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టి మా బతుకుల్లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో అనేక మందిని రిక్రూట్ చేసుకుంటూ మాకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు తక్షణమే రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టి మా బతుకుల్లో వెలుగులు నింపాలని ఆర్ ఎం గారిని కలిసి వినతి పత్రం అందజేశారు మా సమస్యలు తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో ఆర్ఎం ఆఫీస్ ను ముట్టడి చేసి ప్రజాప్రతినిధుల ఇళ్లను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు

మా సమస్యలు తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో ఆర్ఎం ఆఫీస్ ను ముట్టడి చేసి ప్రజాప్రతినిధుల ఇళ్లను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు

